# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 24-9-2023 | RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 | సంపుటి :30 | సంచిక: 43 | పేజీలు:6 | వెల: రూ.1/-


## షెడ్యూల్ ప్రకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు : వికాస్ రాజ్




హైదరాబాద్, సెప్టెంబర్ 23: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బీఆర్కే భవన్‌లో ఆయన శనివారం మీడియా సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియతో మాట్లాడారు. ఎన్నికలకు రెండు, మూడు నెలలు మాత్రమే సమయం ఉందని తెలిపారు. జిల్లాల్లో అధికారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 15లక్షల మంది ఓటర్లుగా చేరారన్నారు. ముఖ్యంగా యువత, మహిళా ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. 6.99 లక్షల యువ ఓటర్లను నమోదు చేయించినట్లు చెప్పారు. మహిళా ఓట్ల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పీస్ నిర్వహణ జరగనుందని చెప్పారు. అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటన ఉంటుందని చెప్పారు. ఈవీఎంల తనిఖీ జరుగుతోందని, తుది ఓటర్ల జాబితా పూర్తయ్యాక జిల్లాల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏజెన్సీలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర పరిధిలో 20 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు పనిచేయబోతున్నాయని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అడ్రస్ మార్పుల ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన.. వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు.. సైనికుల్లా పని చేయాలని మంత్రి ఐకేరెడ్డి పిలుపు..



వరంగల్, సెప్టెంబర్ 23: బీఆర్ఎస్ పటిష్టత ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ సాధనలో బాసటగా నిలిచేందుకు, బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై లక్ష్మణచాంద మండలం తిర్పెల్లి గ్రామానికి చెందిన 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. యువకులు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మల్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నిర్మల్ నియోజకవర్గానికి నిధులు తీసుకురావడంతో నిర్మల్ రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు.


బీఆర్ఎస్ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గులాబీ శ్రేణులంతా కులం పేరుతో, మతంపేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరాదని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరిన పలువురు యువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్, నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తిర్పెల్లి గ్రామం నుంచి అత్యధిక ఓట్లు బీఆర్ఎస్‌కే పడేలా చూస్తామన్నారు.

## జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దుచేసిన హైకోర్టు-టీఎస్‌పీఎస్సీని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ న్యూస్ (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దుచేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మొత్తం 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 2.32 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేయాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పరీక్షను రద్దుచేస్తూ తీర్పు వెలువరించింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్వహణా సంస్థను ఆదేశించింది. అయితే హైకోర్టు తీర్పుపై టీఎస్‌పీఎస్సీ డివిజన్ బెంచ్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్-1 పరీక్ష ఓసారి రద్దయిన విషయం తెలిసిందే.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం





-రాధశ్రీ

(24.9.2014 అంగారక (కుజ) గ్రహ కక్ష్యలో ప్రవేశించిన మొదటి దేశంగా భారత ప్రపంచ చరిత్రలోకి ఎక్కినరోజు..)

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, సెప్టెంబర్ 23: చట్టసభల్లో బీసీ మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు కులగణన చేపట్టాలన్న డిమాండ్‌తో ఈ నెల 26న జల విహార్‌లో బీసీ సంఘాలు నిర్వహించ తలపెట్టిన సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ కవితతో సమావేశమై బీసీ అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమా నికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. బీసీలు ఆర్థికంగా బలపడాలన్న ఆలోచనతో బీసీ బంధు పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

కుల వృత్తులకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా రాయితీలు ప్రోత్సాహకాలను అందిస్తూ వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని కవిత పేర్కొన్నారు. బీసీ వర్గాల్లో అత్యంత వెనుకబడిన కులాల వారిని కూడా ప్రభుత్వం విస్మరించడం లేదని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల్లో, పార్టీ పదవుల్లో అత్యంత వెనుకబడిన కులాల వారికి కేసీఆర్ అవకాశాలు కల్పించి చరిత్ర సృష్టించారని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టసభల్లో బీసీలకు రిజర్వే షన్లు కల్పించాలన్న బిల్లుపై తీర్మానం చేశా మని గుర్తు చేశారు. బీసీల పట్ల తమ పార్టీ చిత్తశుద్ధితో ఉన్నదని, బీసీలకు రావాల్సిన వాటా, హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమా నికి తమ పార్టీ అండగా ఉంటుందని ప్రకటిం చారు. జీవితాంతం బీసీల కోసం పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్యను ఆమె అభినందిం చారు.

### బీసీ ఉద్యమానికి తెలంగాణ నుంచే శంఖారావం: ఆర్ కృష్ణయ్య

బీసీ ఉద్యమానికి తెలంగాణ నుంచే శంఖారావం పూరిస్తామని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. తాము చేపట్టే ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సంపూర్ణ సహకారం, మద్దతును ప్రకటించారని తెలిపారు. దశాబ్దాలుగా ఎదురు చూసిన మహిళా బిల్లు కోసం కవిత చేసిన పోరాటం ఫలించిందని, అందుకు ఆమెను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నామని కవితపై కృష్ణయ్య ప్రశంసలు కురిపించారు.

## బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా నిర్మించాలి- మంత్రి శ్రీనివాస్ గౌడ్




మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని చిన్నదర్పల్లి నుంచి పాలకొండ బైపాస్ వరకు నిర్మిస్తున్న నూతన బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్- కోస్గి- చించోలి హైవే నిర్మాణ పనుల్లో భాగంగా చిన్న దర్పల్లి వద్ద జరుగుతున్న పనులను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మూడు రోజుల శ్రీలంక పర్యటనను ముగించుకుని విమానాశ్రయం నుంచి నేరుగా మంత్రి మహబూబ్ నగర్ చేరుకున్నారు. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా నేరుగా రాయచూరు, కోస్గి, హైదరాబాద్, కొత్తకోట వైపునకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. పట్టణంలో శివారు కాలనీలు, అభివృద్ధిలో వెనకబడిన ప్రాంతాలు సైతం ఈ బైపాస్ వల్ల అభివృద్ధి చెందుతాయన్నారు. హన్వాడ ఫుడ్ పార్క్ నుంచి దివిటిపల్లి ఐటీ కారిడార్ చేరుకునేందుకు ఈ బైపాస్ ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు.

## వేల కోట్ల రైతు రుణమాఫీ ఘనత కేవలం కేసీఆర్‌దే: మంత్రి వేముల

నిజామాబాద్, సెప్టెంబర్ 23:తెలంగాణలో వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కేవలం ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో 13 కోట్ల విలువగల వలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో, టపాసులు మోతతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని సంత మల్లన్న దేవాలయాన్ని సందర్శించి మల్లన్నకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇల వేల్పు అయిన మల్లన్నకు సాష్టాంగ నమస్కారం చేశారు.

అనంతరం సంత మల్లన్న దేవాలయం షెడ్ నిర్మాణానికి (రూ. 25 లక్షల వ్యయం), సంతమల్లన్న దేవాలయం గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణానికి (వ్యయం రూ. 2.20 కోట్లు), అంక్సాపూర్ నుంచి వేల్పూర్ డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులకు (రూ. 8.10 కోట్ల వ్యయం), అంక్సాపూర్ నుంచి వడ్డెర కాలనీ వయా సంత మల్లన్న రోడ్డు నిర్మాణ పనులకు (రూ. 40 లక్షల వ్యయం), హెల్త్ సబ్ సెంటర్ పనులకు (రూ. 20 లక్షల వ్యయం), పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు (రూ. 15 లక్షల వ్యయం), హనుమాన్ దేవాలయం నిర్మాణ పనులకు (రూ. 30 లక్షల వ్యయం), మంత్రి శంకుస్థాపనలు చేశారు.

ఆ తర్వాత గ్రామ ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. అంక్సాపూర్ గ్రామ అభివృద్ధి చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందం కలుగుతున్నదని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తాను చిన్నప్పుడు సైకిల్ మీద తిరిగిన మట్టి రోడ్డు ఎమ్మెల్యే అయ్యాక డాంబర్ రోడ్డు అయ్యిందని, ఇప్పుడు డబుల్ రోడ్డు అవుతుందని అన్నారు. అంక్సా పూర్ సట్టి తీర్దాలకు ఎడ్ల కచ్చురం మీద వచ్చి మూడు రోజుల పాటు ఇక్కడే తన మేనత్త ఇంట్లో ఉండేవాడినని అప్పటి జ్ఞాపకాలను ఆయన నెమరు వేసుకున్నారు. ఒకప్పటి అంక్సాపూర్‌ను, ఇప్పటి అంక్సాపూర్



గ్రామాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తి కలుగుతుందని, ఇంతకు మించిన ఆత్మ తృప్తి మరోటి ఉండదని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ ఒక్క గ్రామంలోనే 39 కోట్ల అభివృద్ధి చేశామని, 750 మందికి 11 కోట్ల రూపాయల పెన్షన్లు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. సొంత జాగ ఉండి ఇండ్లు లేని అర్హులైన పేదలకు విడతల వారీగా, నిరంతరాయంగా గృహ లక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ తోనే తెలంగాణ పల్లెల్లో అసాధారణ అభివృద్ధి సాధ్యమయ్యిందని, కాళేశ్వరం నీళ్లతో ఊర చెరువులు కళకళ లాడుతున్నాయని అన్నారు. అభివృద్ధి, పాడి పంటలు, కుల వృత్తులకు చేయూతతో గ్రామాలు సంబురాలు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సంపద సృష్టించి పేదలకు పంచుతున్నాడని చెప్పారు. రాష్ట్రంలో 36 వేల కోట్ల రైతు రుణమాఫీ ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత సాహసం చేయలేదని అన్నారు.

రైతు బంధు లాంటి పథకంతో రైతులకు ఆర్థిక భరోసా ఇయ్యాలన్న కనీస ఆలోచన ఏ నాయకుడు చేయలేదని మంత్రి వేముల అన్నారు. కానీ ఇప్పుడు మేము కేసీఆర్ కంటే ఎక్కువ చేస్తామంటూ కాంగ్రెస్ వాళ్ళు అగ్రాసు పాట తీరుగా పథకాలు ప్రకటిస్తున్నారని, కాంగ్రెస్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌వి గట్టి చేతలు కాంగ్రెస్‌వి ఉట్టి మాటలని, రామ-రావణ యుద్ధంలో మిగిలిన రాక్షసులు కొంత మంది మనిషి రూపంలో గ్రామాల్లో ఇంకా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కథ కూడా ఎంపీ అర్వింద్ బాండ్ పేపర్ లాంటి ఉత్తి మాటే అని విమర్శించారు. ఓట్ల కోసం మాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, గోస పడ్డ జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్‌కు తోడుగా నిలబడాలని మంత్రి వేముల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్డీవో వినోద్ కుమార్, ఏసీపీ జగదీష్ చందర్, పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా హరికిషన్



ఖమ్మం, సెప్టెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): జిల్లా పంచాయతీ అధికారిగా నియమింపబడిన ఇ.హరికిషన్ శనివారం మర్యాదపూర్వకంగా జిల్లాకలెక్టర్ వి.పి. గౌతమ్ ని నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో కలిశారు.

## బలమైన, వ్యక్తిగత న్యాయవ్యవస్థ అవసరం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: భారతీయ న్యాయవ్యవస్థ తన చట్టాలను గౌరవిస్తుందని, దేశానికి బలమైన, వ్యక్తిగతమైన న్యాయ వ్యవస్థ అవసరం ఉందని ప్రధాని మోదీ(ఖట ఓీటతి) అన్నారు. ఏ దేశ అభివృద్ధికైనా.. ఆ దేశం న్యాయవ్యవస్థ పాత్ర కీలకమైందన్నారు. ఇంటర్నేషనల్ లాయర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీజేఐ డీవై చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. చట్టాలను రెండు విధాలుగా ప్రజెంట్ చేయాలని, ఒకటి లీగల్ భాషలో, మరొకటి సామాన్యుడికి అర్థమయ్యే భాషలో ఉండేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు మోదీ అన్నారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తెచ్చినందుకు సుప్రీంకోర్టు సీజే చంద్రచూడ్‌ను మెచ్చుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో లాయర్లు కీలక పాత్ర పోషించినట్లు మోదీ తెలిపారు. గాంధీ, తిలక్, సావార్కర్, అంబేద్కర్.. అందరూ లాయర్లే అన్నారు. ప్రజలకు న్యాయపరమైన హక్కుల గురించి ఈ సమావేశం చైతన్యం కలిగిస్తుందని ఆశిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి



హైదరాబాద్ సెప్టెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పరిగి మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పరిగి ప్రాంతానికి ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన ఆత్మకు శాతి కలగాలని ప్రార్థించారు. హరీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్వర్ రెడ్డి మృతిపట్ల మంత్రి హరీశ్ రావు సంతాపం వ్యక్తంచేశారు. పరిగి ఎమ్మెల్యేగా, ఉప సభాపతిగా, సీనియర్ రాజకీయ నేతగా గొప్ప సేవలు అందించారని చెప్పారు. ఆయన కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హరీశ్వర్ రెడ్డి మృతిపట్ల మంత్రి సబితా ఇంద్రారెడ్డిగ్ర్భ్రాంతి వ్యక్తంచేశారు. రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి, జిల్లాకు తీరన లోటన్నారు. రంగారెడ్డి జిల్లాలో సీనియర్ నేతగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు.

హరీశ్వర్ రెడ్డి మృతదేహానికి మంత్రి పట్నం మహేందర్ రెడ్డి నివాళులర్పించారు. శనివారం ఉదయం వికారాబాద్‌లోనని ఆయన నివాసానికి వెళ్లిన మంత్రి మహేందర్ రెడ్డి.. ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. హరీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్‌గా, పరిగి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మంత్రి మహేందర్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కొప్పుల హరీశ్వర్ రెడ్డి మరణంపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లా రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## 27న మరోసారి 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక : తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 23:డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో భాగంగా ఈ నెల 27న హైదరాబాద్ కలెక్టరేట్‌లో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో డ్రా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రెండు విడుతల్లో ఎలాంటి విమర్శలకు తావులేకుండా ఎంతో పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. 24900 ఇండ్లను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

మొదటి, రెండో విడతలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు మంత్రులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధుల సమక్షంలోనే ఔఎఆ రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నెల 27 వ తేదీన నిర్వహించే డ్రాలో 3,4 విడతలకు సంబంధించి 21వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న 10,500 మందికి, అక్టోబర్ 5న మరో 10,500 మంది లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.




# మీడియా స్వేచ్ఛ నోరు నొక్కుతున్న రాజకీయ పార్టీలు?!

పత్రికా, మీడియా స్వేచ్ఛలపై అధికార పార్టీలు సంకెళు వేస్తున్నాయని, తమ వ్యతిరేక మీడియా వర్గాన్ని అణచివేతకు గురి చేస్తున్నాయనే పలు విమర్శలు అనాదిగా వింటూనే ఉన్నాం. ఇందిరాగాంధీ హయాంలో ఎమజెన్సీ విధించి పత్రికా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపారంటూ వాపోవడం కూడా చూసాం. వివిధ పార్టీలు తమ తమ పత్రికలు, చానెల్స్‌ను ప్రారంభించడం లేదా ఆయా చానెల్స్ పగ్గాలను తమ చేతులోకి తీసుకోవడం నేడు సర్వ సాధారణం అయ్యింది. ప్రతి చానెల్ ఏదో ఒక పార్టీ లేదా కార్పొరేట్ గుప్పిట్లో తమకు అనుకూలంగా, వ్యతిరేకులపై ఘాటు విమర్శలతో మీడియాలను పెడదోవలో నడపడం ప్రజాస్వామ్యానికి చేటుగా నిలుస్తున్నది. ఏ పత్రికను లేదా ఏ చానెల్ ప్రసారాలను, వార్తను నమ్మాలో తెలియక సామాన్య పత్రికా పాఠకుడు/టివీ వీక్షక శ్రోత జుట్టు పీక్కోవలసిన సందర్భాలు వస్తున్నాయి. వాస్తవ సమాచారాన్ని యథాతథంగా అందించే తటస్థ మీడియాలు పలుచబడిన వేళ, మీడియా ఆసాంతం రాజకీయ పార్టీలు/కార్పొరేట్ల అధీనంలోకి వెళ్లాయని మేధావులు ఆవేదన చెందుతున్నారు.

### ఇండియా కూటమి బహిష్కరించిన వివిధ చానెల్స్ యాంకర్లు:

ఇటీవల 13 సెప్టెంబర్ 2023న 'ఇండియా (ఇండియన్ నేషనల్ డెవెలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలియన్స్)' అనబడే 28-పార్టీల కూటమికి చెందిన మీడియా కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం తమ పార్టీలపై అసంబద్ధమైన వ్యతిరేక విష భావాలు/వార్తలను చిమ్ముతున్నారనే ఆరోపణలు తీవ్ర స్వరంతో చేయడంతో పాటు దేశవ్యాప్తంగా 14 మంది వివిధ టివీ చానెల్స్‌లో 'విద్వేషపూరిత విశ్లేషణ'లతో పని చేస్తున్న మీడియా యాంకర్లను తమ పార్టీ సమావేశాలు, ఇతర సమావేశ సంబంధాల్లో పాల్గొనకుండా 'బైకాట్ (బహిష్కరణ)' చేస్తున్నామంటూ బహిరంగ ప్రకటన చేయడంతో మరోసారి పత్రికా/మీడియా స్వేచ్ఛపై పెద్ద చర్చ ప్రారంభమైంది. ఈ 14 మంది యాంకర్లు నిర్వహించే టివీ చర్చల్లో ఇండియా కూటమి పార్టీ ప్రతినిధులు పాల్గొనవద్దని నిర్ణయించినట్లు తెలిపారు. ఇండియా కూటమి పార్టీలు బైకాట్ చేసిన ఆంకర్లలో అదిథి త్యాగి(భారత్ ఎక్స్‌ప్రెస్ చానెల్), అమన్ చోప్రా(న్యూస్ 18 చానెల్), అమిష్ దేవగన్(న్యూస్ 18 చానెల్), ఆనంద్ నరసింహన్(న్యూస్ 18 చానెల్), అర్నాబ్ గోస్వామి(రిపబ్లిక్ టివీ), అశోక్ శ్రీవాస్తవ(డిడి న్యూస్ చానెల్), చిత్ర త్రిపాటి(ఆజ్‌తక్ చానెల్), గౌరవ్ సావంత్(టివీ టుడే నెట్‌వర్క్ చానెల్), నావికా కుమార్(టైమ్స్ నెట్‌వర్క్ చానెల్), ప్రాచీ పరాశర్(ఇండియా టివీ న్యూస్ చానెల్), రుబికా లియాఖత్(భారత్24 చానెల్), శివ్ అరూర్(ఇండియా టుడే చానెల్), సుధీర్ చౌధరి(ఆజ్‌తక్ చానెల్), సుశాంత్ సిన్హా(టైమ్స్ నౌ చానెల్) అను వివిధ చాన్ల్స్‌కు చెందిన 14 మంది ఆంకర్లు ఉన్నారు.

### రాజకీయ పార్టీలు, కార్పొరేట్ల చేతుల్లో కీలు బొమ్మలు:

ఈ ఇండియా కూటమి బహిష్కరణ నిర్ణయం 'ఎమర్జెన్సీ-కాలపు మైండ్‌సెట్'ను వ్యక్తం చేస్తున్నదని భాజపా ప్రతినిధులు అనగా, ఈ నిర్ణయం బైకాట్ కాదని, ఆ యాంకర్ల పట్ల 'నాన్-కొఆపరేషన్' మాత్రమే అని కాంగ్రెస్ తెలపడం కూడా విన్నాం. ఈ నిర్ణయం ప్రజాస్వామ్య వ్యతిరేకమని, పత్రికా/మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లుతున్నదని మీడియా అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ యాంకర్లు తమ వార్తా విశ్లేషణ చర్చల్లో మన పార్టీలకు వ్యతిరేకంగా కావాలనే విషం చిమ్ముతున్నారని, వేరే మార్గం లేకపోవడంతో ఈ అసాధారణ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఇండియా కూటమి ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి ప్రజావ్యతిరేక మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేసే నిర్ణయాన్ని 'న్యూస్ బ్రాడ్‌కాస్ట్ & డిజిటల్ అసోసియేషన్' కూడా వ్యతిరేకించడం చూసాం. నేటి డిజిటల్ యుగంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన టివీ చానెల్స్‌లో కొన్నింటికి 'టీఆర్‌పీ' ఆదరణ కొరవడినందున ఆర్థిక సమస్యల నుండి బయట పడడానికి వివిధ రాజకీయ పార్టీల లేదా కార్పొరేట్ల చేతుల్లో బొమ్మల్లా మారిపోయాయని కూడా వాదించే వారున్నారు. పార్టీల ప్రముఖ నాయకులే తమ తమ టివీ చానెల్స్‌ను నడపడంతో వాస్తవ వార్తల ప్రసారానికి మాయ తెరలు కమ్మి, తమ బాకా ఊదుకోవడానికి సిద్ధం అవుతున్నాయని కూడా వింటున్నారు.

### ప్రపంచ సమస్యగా పత్రికా/మీడియా స్వేచ్ఛ:

ఇటీవల 'రిపోర్టర్స్ విత్‌అవుట్ బార్డర్స్(ఆర్ఎస్ఎఫ్)' సంస్థ విడుదల చేసిన 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక-2023' వివిధ ప్రపంచ దేశాల పత్రికా స్వేచ్ఛల అధ్యయన వివరాలను వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో పత్రికా స్వేచ్ఛ వివరాలను అధ్యయనం చేయగా భారత్‌కు 161వ స్థానం (2022లో 150వ స్థానం) రావడం విచారకరమే. పత్రికా స్వేచ్ఛలో నార్వే(1), ఐర్లాండ్(2), డెన్మార్క్(3) దేశాలు తొలి మూడు స్థానాల్లో నిలిచి ఆదర్శంగా ఉండగా వియత్నాం(178), చైనా(179), ఉత్తర కొరియా(180)లు జాబితా చిట్ట చివరన ఉన్నాయి. భారత్‌లో పత్రికా స్వేచ్ఛ నానాటి దిగజారుతున్నదని, మానవ హక్కుల హననం, ప్రజాస్వామ్య విలువల పతనం, రాజకీయ అనైతిక విపరీతాలు చోటు చేసుకోవడం లాంటి కారణాలను ఆపాదించడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో పత్రికా స్వేచ్ఛలో 'ఉత్తమ' స్థాయిలో 8 (4.4 శాతం) దేశాలు, 'సంతృప్తికర' స్థాయిలో 44 దేశాలు (24.4 శాతం), 'ప్రాబ్లమాటిక్'గా 55 దేశాలు (30.6 శాతం), 'డిఫికల్ట్ స్థాయిలో 42 దేశాలు (23.3 శాతం), 'వెరీ సీరియస్' స్థాయిలో 31 దేశాలు (17.2 శాతం) దేశాలు ఉన్నట్లు వివరించబడింది.

పత్రికా/మీడియా స్వేచ్ఛ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గొడుగు పడుతుందని, రాజకీయ అరాచకాలు పెరిగితే పత్రికా/మీడియా స్వేచ్ఛకు తూట్లు పడతాయని తెలుసుకోవాలి. పత్రికలు, మీడియా చానెల్స్ తటస్థంగా వాస్తవ వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని, రాజకీయ పార్టీలు/కార్పొరేట్ చేతుల్లోకి మీడియా వెళితే ప్రజాస్వామ్య విలువలు పతనం అవుతాయని తెలుసుకోవాలి. ప్రజల నాడి, పాలకుల అవినీతి, కార్పొరేట్ల అనైతిక వ్యాపార ధోరిణిలను మీడియా సూజ కళ్ల ముందుంచాలని, నీతివంతమైన ప్రభుత్వ పాలనకు పత్రికలు/చానెల్స్ పునాదులు కావాలని కోరుకుందాం. మీడియా/పత్రికా స్వేచ్ఛలను సంకెళ్ల నుంచి విముక్తం చేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## ఘనంగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాలు



జవహర్ నగర్ లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ గారు

హైదరాబాద్, సెప్టెంబర్ 23:వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను శుక్రవారం ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. దీవకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి 46వ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్‌గారు మరియు చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జైసింహా గారు, సీనియర్ నాయకుడు ముఠా నరేష్ గారు గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్ మరియు డివిజన్ నాయకులను టివి జన్ ప్రధ్యక్షుడు ఎస్సీ ప్రేమ్ మరియు ఎస్టీ అశోక్ పాల్గొన్నారు.



## కఠినమైన హిజాబ్ చట్టాన్ని ఆమోదించిన ఇరాన్ పార్లమెంట్..

**- బహిరంగ ప్రదేశాల్లో మహిళలు కచ్చితంగా హిజాబ్ ధరించాల్సిందే**

**-ఉల్లంఘిస్తే భారీ శిక్షే..!**

ఇరాన్ సెప్టెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):సంప్రదాయ ముస్లిం దేశమైన ఇరాన్ లో మహిళలపై అణచివేత కొనసాగుతోంది. తాజాగా మహిళల డ్రెస్ కోడ్ పై ఇరాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇస్లాం సంప్రదాయం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో మహిళలు కచ్చితంగా హిజాబ్ ధరించాల్సిందే అని స్పష్టం చేసింది. హిజాబ్ ధరించేందుకు విముఖత వ్యక్తం చేసే మహిళలకు, వారికి మద్దతు తెలిపే వారిపై భారీ శిక్షలు విధించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఓ ప్రత్యేక బిల్లును తీసుకొచ్చింది. ఈ ప్రత్యేక బిల్లుకు ఇరాన్ పార్లమెంట్ బుధవారం ఆమోదం తెలిపింది. హిజాబ్ ధరించకుండా విధులు నిర్వహించేందుకు అనుమతించే వ్యాపార సంస్థలతో పాటు హిజాబ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టే కార్యకర్తలపై కూడా శిక్షలు విధించనుంది. ఈ చట్టాన్ని ఉల్లంఘించే వారికి కనీసం 10 ఏళ్ల పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. 290 మంది సభ్యులు కలిగిన ఇరాన్ పార్లమెంట్‌లోని 152 మంది సభ్యులు ఈ బిల్లును బుధవారం ఆమోదించారు. కాగా, ఈ బిల్లు రాజ్యాంగపరమైన నిఘా సంస్థగా పనిచేసే మతాధికార సంస్థ గార్డియన్ కౌన్సిల్ ఆమోదం పొందాల్సి వుంది. గతేడాది హిజాబ్ వివాదం కారణంగా పోలీస్ కస్టడీలో మహసా అమిని అనే 22 ఏళ్ల యువతి మృతి చెందిన విషయం తెలిసిందే.

యువతి మృతితో నరిగ్గా ఏడాది పూర్తైన నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది.సంప్రదాయ ముస్లిం దేశమైన ఇరాన్‌లో మహిళలపై ఆంక్షలు చాలా ఎక్కువ.

వాళ్ల డ్రెస్ కోడ్‌పై మోరల్ పోలీసుల నిఘా ఉంటుంది. హిజాబ్ సరిగా ధరించలేదనే కారణంతో మహసాను గతేడాది సెప్టెంబర్ 20వ తేదీన మోరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మూడు రోజులకు ఆమె పోలీసు కస్టడీలో చనిపోయింది. 2022 సెప్టెంబర్ 16న జరిగిన ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

దాదాపు 3 నెలలుగా హిజాబ్, మోరల్ పోలీసింగ్ వ్యతిరేక నినాదాలు, నిరసనలతో ఇరాన్ అట్టుడికింది. ఈ నిరసనల్లో సుమారు 500 మందికిపైగా పౌరులు చనిపోయారు. సుమారు 22 వేల మందికి పైగా ఆందోళనకారులను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇరాన్‌లో 1979 విప్లవం తర్వాత ఈ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక పెరగడం ఇదే మొదటిసారి. ప్రజల నిరసనలతో దిగొచ్చిన ఇరాన్ ప్రభుత్వం మోరల్ పోలీసింగ్ వ్యవస్థను కూడా నిషేధించింది.

## మహిళా బిల్లు ఆమోదంపై హర్షం.. మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం..



మహబూబాబాద్, సెప్టెంబర్ 23(నేటినిజం ప్రతినిధి): మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు బిల్లు ఆమోదం పొందడం పై హర్షం వ్యక్తం చేస్తూ తొర్రూరు మండల కేంద్రములో మండల బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూరు అర్బన్ మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లె రజిత మాట్లాడుతూ గత దెబ్బై ఏళ్ళుగా మహిళా బిల్లు విషయంలో నాన్చివేత ధోరణి అవలంబించిన గత ప్రభుత్వాలు మహిళా లోకాన్ని మోసం చేశాయని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేడు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టడం ఉభయ సభల్లో మెజారిటీతో ఆమోదించడం మహిళా లోకానికి మోడీ కానుకగా అభివర్ణించారు.నరేంద్ర మోడీతోనే మహిళా సాధికారత సాధ్యం అని తెలిపారు.మహిళలను కేవలం వంటింటికే పరిమితం చేయాలనుకునే కుహనా పార్టీలకు ఈ మహిళా బిల్లు చెంప పెట్టు అని తెలిపారు.మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే నేడు గప్పాలు కొట్టుకోవడం సిగ్గు చేటని తక్షణమే ఆ పార్టీలు మహిళాలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.దేశంలో మహిళా నాయకత్వం పార్లమెంట్, అసెంబ్లీ లో పెరిగి మహిళాభ్యుదయం తోనే దేశాభివృద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి,రజియా,రామతార,ఉమ, యశోద, అంజమ్మ,యమున, సరస్వతి,శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకూ స్పెషల్ సెక్యూరిటీ - అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం

అమరావతి, సెప్టెంబర్ 23: ముఖ్యమంత్రితో పాటు ఆయన కుటుంబ సభ్యుల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కొత్త చట్టం తీసుకువస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టింది. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఈ బిల్లు ప్రకారం.. ముఖ్యమంత్రి, భార్య/ భర్త, పిల్లలు, తల్లిదండ్రులకు నిరంతరం రక్షణ కల్పిస్తారు. సీఎం సహా కుటుంబ సభ్యుల నివాసం వద్ద, ప్రయాణాల్లో, ఏపీలోనా ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగానూ రక్షణ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లినపుడు సెక్యూరిటీ కల్పిస్తారు.ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో నివసిస్తున్నట్లయితే అక్కడ కూడా సెక్యూరిటీ కల్పించేందుకు ఈ బిల్లులో ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ యాక్ట్-2023 బిల్లు చట్టంగా మారి అమలులోకి వస్తే.. విదేశాల్లో చదువుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ ఇద్దరు కూతుళ్లకు ఏపీ ప్రభుత్వ ఖర్చుతో సెక్యూరిటీ కల్పిస్తారు.

## 'బహిరంగ విఫణి ద్వారా అమ్మకం పథకం' కింద 13 ఈ-వేలాల్లో 18.09 ఎల్ఎంటీ గోధుమలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:దేశంలో గోధుమలు, గోధుమ పిండి చిల్లర ధరలను నియంత్రించేందుకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చొరవలో భాగంగా, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), 'బహిరంగ విఫణి ద్వారా అమ్మకం పథకం' (దేశీయ) ఓఎంఎస్ఎస్(డి) కింద వారంవారీ ఈ-వేలం ద్వారా గోధుమలను అమ్ముతోంది. క్వింటాల్‌కు రూ.2125/- రిజర్వ్ ధర చొప్పున ఎఫ్‌సీఐ విక్రయిస్తోంది, ప్రస్తుత గోధుమల కనీస మద్దతు ధరకు ఇది సమానం.

దేశవ్యాప్తంగా 480 పైగా కేంద్రాల ద్వారా ప్రతి వారం వేలంలో 2.00 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను ఎఫ్‌సీఐ అందుబాటులోకి తెస్తోంది. 2023-24 సంవత్సరంలో, 21.09.2023 వరకు మొత్తం 13 ఈ-వేలాలు నిర్వహించింది, 18.09 ఎల్ఎంటీల గోధుమలను విక్రయించింది.

ఈ ఏడాది ఆగస్టులో గోధుమల సగటు అమ్మకపు ధర క్వింటాల్‌కు రూ. 2254.71గా ఉంది, 20.09.23న జరిగిన ఈ-వేలంలో ఇది రూ. 2163.47కు తగ్గింది. బహిరంగ విఫణిలో గోధుమల ధరలు తగ్గుముఖం పట్టాయని ఇది సూచిస్తోంది. ప్రతి వారం నిర్వహించే ఈ-వేలంలో, నిర్దేశించిన పరిమాణంలో 90% దాటకుండా విక్రయాలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా తగినన్ని గోధుమల నిల్వలు ఉన్నాయని ఇది సూచిస్తోంది.

ఓఎంఎస్ఎస్(డి) విధానాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా బహిరంగ విఫణిలో గోధుమ ధరలు నియంత్రణలో ఉండేలా కేంద్ర ప్రభుత్వం నియంత్రించింది. ఓఎంఎస్ఎస్(డి) కొనసాగించడానికి కేంద్రం వద్ద తగినన్ని గోధుమ నిల్వలు అందుబాటులో ఉన్నాయి.

**శ్రీలంక నావికాదళంతో కలిసి డైవ్ శిక్షణ విన్యాసాలు పూర్తి చేసుకొని..**

## ట్రింకోమలే నుండి ప్రయాణమైన ఐఎన్ఎస్ నిరీక్షక్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:శ్రీలంక నావికాదళంలో కలిసి వారం రోజుల పాటు డైవ్ ట్రైనింగ్ విన్యాసం పూర్తి చేసుకొని ఇండియన్ నేవీ డైవింగ్ సపోర్ట్ సబ్‌మెరైన్ రెస్క్యూ వెసెల్ ఐఎన్ఎస్ నిరీక్షక్ 21 సెప్టెంబర్ 2023న ట్రింకోమలీ నుండి బయలుదేరింది. రెండు దేశాల నౌకాదళాల డైవింగ్ బృందాలు విస్తృతమైన నౌకాశ్రయం, సముద్ర డైవింగ్ కార్యక్రమాలను చేపట్టాయి. దీనికి తోడు సిబ్బంది, ఎస్.ఎల్.ఎన్. సిబ్బంది మధ్య పరస్పర ఆసక్తికి సంబంధించి.. వివిధ అంశాలపై సిబ్బందికి క్రాస్ ట్రైనింగ్‌తో సహా అనేక వర్తన్వర అంశాలపై చర్చలు జరిగాయి. ట్రింకోమలీలోని జూనియర్ కమాండ్ & స్టాఫ్ కాలేజ్ అధికారులు ఓడను సందర్శించారు, వారికి ఓడ యొక్క సంతృప్త డైవింగ్ సామర్థ్యం గురించి వివరించారు. తూర్పు నౌకాదళ కమాండర్ రియర్ అడ్మిరల్ పిఎస్ డి సిల్వా ఓడను సందర్శించి, ఎస్ఎల్ఎన్ డైవర్లకు శిక్షణ ఇవ్వడానికి భారత నావికాదళం అందిస్తున్న సహాయాన్ని అభినందించారు. రెండు నౌకాదళాల మధ్య అత్యుత్తమ విన్యాసాలు, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. శిక్షణ కార్యక్రమంతో పాటు, ట్రింకోమలీలోని నిరుపేద పిల్లల కోసం సామాజిక ఔట్రీచ్ కార్యకలాపం జరిగింది. అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా దవ్ బీచ్‌లో సంయుక్త బీచ్ క్లీనప్ డ్రైవ్ చేపట్టారు. ఐక్యత మరియు స్నేహం యొక్క ప్రదర్శనలో శ్రీలంక నావికాదళ సిబ్బందితో ఒ మ్యాచ్ యోగా సెషన్ మరియు స్నేహపూర్వక బాస్కెట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఓడ సందర్శకులకు తెరిచి ఉంది మరియు 1500 మందికి పైగా ప్రజలు ఓడను సందర్శించారు. ఓడ పర్యటన రెండు నౌకాదళాల మధ్య బలమైన సంబంధాలను మరింత బలోపేతం చేసింది.

## 'నారీశక్తి వందన్ అధినియమ్'కు ఆమోదం లభించిన తరువాత ప్రధానమంత్రితో భేటీ అయిన మహిళా ఎంపీలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:చరిత్రాత్మకమైనటువంటి 'నారీ శక్తి వందన్ అధినియమ్' కు నిన్నటి రోజు రాత్రి ఆమోదం లభించడం తో పార్లమెంటు మహిళా సభ్యులు దాని యొక్క ప్రసన్నత ను వ్యక్తం చేయడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు.

"చరుకైన మన మహిళా ఎంపీ లతో సమావేశం అయ్యే గౌరవం నాకు దక్కింది, వారు నారీ శక్తి వందన్ అధినియమ్ కు ఆమోదం లభించిన దుకు నిజంగా ఎంతో గొప్ప సంతోషిస్తున్నారు.పరివర్తన కు మార్గదర్శకులు గా ఉన్నటువంటి వారు అదే శాసన తాలూకు సంబురాన్ని జరుపు కోవడం కోసం ఒక్కుమ్మడి గా తరలి రావడం చూసి సంతోషం కలుగుతున్నది.నారీ శక్తి వందన్ అధినియమ్ కు ఆమోదం లభించడం తో, భారత దేశం ఒక పరివర్తనపూర్వకమైనటువంటి మరియు ఐదవికరణ తో పోలిస్తే అన్ని వంటి భవిష్యత్తు యొక్క శిఖరం పైన నిలబడివుంది. మరి ఈ పరివర్తన కు కేంద్ర స్థానం లో ఉన్నది మనలో అది మన నారీశక్తియే." అని పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం సాయంత్రం నుంచి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు నిజామాబాద్ జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.రాష్ట్రంలో శుక్రవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో హైదరాబాద్‌తో పాటు 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అందువల్ల ఈ 16 జిల్లాల్లో ముంపు ప్రాంతాల ప్రజలు కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచించింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల అధికారులు సైతం అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.జార్ఖండ్ పరిసరాల్లో ఉన్న అల్పపీడనం ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటున సముద్ర మట్టం నుంచి 1.5 కిలో మీటర్ల వరకు వ్యాపించి ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోకి దిగువ స్థాయిలోని గాలులు పశ్చిమ దిశ నుంచి వీస్తున్నాయని వివరించింది. నల్లగొండ జిల్లాలోని కనగల్‌లో 77.5మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# తీర ప్రాంత మత్స్య సంపదను పునరుజ్జీవింపజేసేందుకు సముద్రతలంలో కృత్రిమ గుట్టల(ఏ ఆర్) ను పీ ఎం ఎం ఎస్ వై పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:తీర ప్రాంత మత్స్య సంపదను పునరుజ్జీవింపజేసే సుస్థిర పద్ధతులను ప్రోత్సహించేందుకు, ప్రధాన మంత్రికి చెందిన కేంద్ర ప్రాయోజిత పథకం (సి ఎస్ ఎస్)లో "సమీకృత ఆధునిక తీర మత్స్యకార గ్రామాలు" కింద ఉప-కార్యకలాపంగా మొత్తం రూ.126 కోట్ల పెట్టుబడితో 10 తీరప్రాంత రాష్ట్రాలకు 732 కృత్రిమ రీఫ్ యూనిట్లను మత్స్యశాఖ మంజూరు చేసింది. మత్స్య సంపద యోజన (పీ ఎం ఎం ఎస్ వై) ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఐ) మరియు ఐసీఏఆర్-సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సి ఎం ఎఫ్ ఆర్ ఐ ) సాంకేతిక సహకారంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయి. అన్ని రాష్ట్రాలు తమ స్థల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయగా, కేరళ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలు పనుల అమలు కోసం టెండర్ ప్రక్రియను పూర్తి చేశాయి. ఈ విధంగా అన్ని ప్రాజెక్టులు జనవరి 2024 నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు.

తీరప్రాంత జలాల్లో కృత్రిమ దిబ్బలను ఏర్పాటు చేయడం మరియు అన్ని తీరప్రాంత రాష్ట్రాలలో సముద్ర గడ్డిబీడు కార్యక్రమాలను చేపట్టడం ద్వారా తీర ప్రాంత మత్స్య సంపదను పునరుజ్జీవింపజేసి, చేపల నిల్వలను పునరుద్ధరించాలనే వ్యూహం రూపొందిస్తున్నారు.

కృత్రిమ దిబ్బలు అనేవి సహజ ఆవాసాలను పునరుద్ధరించడానికి, మెరుగుపరచడానికి, ఉత్పాదకతను పెంచడానికి మరియు మత్స్య సంపద అధిక నివానత (ఎఫ్ ఏ ఓ, 2015)తో సహా జల వనరులను నిర్వహించడానికి ఉపయోగించే ఇంజనీరింగ్ సాంకేతిక జోక్యాలు. కృత్రిమ దిబ్బల ఏర్పాటు ఈ క్రింది అనేక రూపాల్లో ప్రయోజనకరంగా ఉంటుంది:

సహజ రీఫ్‌ల మాదిరిగానే, ఏ ఆర్ లు చేపలను సమగ్రపరచడానికి మరియు చేపలు నివసించడానికి మరియు పెరగడానికి నివాసతను అందిస్తాయి, తీరప్రాంతాలలో అలల తాకిడి తగ్గిస్తాయి, సముద్ర పర్యావరణ వ్యవస్థ పునరుత్పత్తికి సహాయపడతాయి మరియు కార్బన్ సింక్‌గా పనిచేస్తాయి. సి ఎం ఎఫ్ ఆర్ ఐ ప్రకారం, చేపల పట్టుబడి రేట్లు మరియు సామర్థ్యాన్ని రెండు నుండి మూడు రెట్లు పెంచవచ్చు, తద్వారా ఇంధనం మరియు శక్తి ఖర్చులను ఆదా చేయడం వలన ఆదాయం పెరుగుతుంది.

పగడాలు, శైవలాలు మరియు పాచి వంటి సముద్ర జీవులకు అతుక్కొని పెరగడానికి గట్టి ఉపరితలాన్ని అందిస్తాయి. ఇవి సముద్రపు గడ్డిబీడులకు అనుకూలమైన పరిస్థితులను అందిస్తాయి మరియు చేపల పెంపకం మరియు నర్సరీలకు మైదానాలుగా పనిచేస్తాయి.

అలంకార చేపల పెంపకం, స్నార్కెలింగ్, ఎకో-టూరిజం, డైవింగ్ కోసం అనువైన ప్రాంతాలను సృష్టించడం మరియు సంఘర్షణను తగ్గించడం లో కృత్రిమ రీఫ్ లు సహాయపడతాయి.

కృత్రిమ రీఫ్ నిర్మాణాలు సమీప తీర ప్రాంతాలలో దిగువ ట్రాలింగ్‌ను నియంత్రిస్తాయి, తద్వారా సముద్ర పర్యావరణం పునరుత్పత్తికి మరియు చిన్న-స్థాయి మత్స్యకారులు అధిక చేపల పట్టుబడి పొందడంలో సహాయపడుతుంది.

ఒక 300 ఎం 3 కృత్రిమ రీఫ్ 25-30 నాన్-మెకనైజ్డ్ బోట్‌లకు (సి ఎం ఎఫ్ ఆర్ ఐ) చేపల పట్టుబడికి సమానమని భావిస్తున్నారు.

మత్స్యరంగంలో సుస్థిరమైన మరియు బాధ్యతాయుతమైన తీరప్రాంత అభివృద్ధి ద్వారా నీలి విప్లవాన్ని తీసుకురావడానికి రూ. 20,050 కోట్ల అత్యధిక పెట్టుబడి తో మే 2020లో పీ ఎం ఎస్ ఎస్ వై ని ప్రారంభించింది. సంవత్సరాలుగా పెరిగిన చేపల వేట కార్యకలాపాలు తీరప్రాంత మత్స్య సంపద నుండి తలసరి దిగుబడిని తగ్గించాయి, దీనితో భారీ చేపల వేట కోసం ఒత్తిడికి దారితీసింది, దిగువ ట్రాలింగ్ కారణంగా చేపలు పట్టే స్థలాలను కోల్పోవడం మొదలైనవాటి ఫలితంగా ఆదాయం తగ్గింది మరియు మత్స్యకారులు లోతైన జలాలకు వెళ్లవలసి వచ్చింది.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

**- పనులను వేగవంతం చేయాలి - జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి**
**-జిల్లాలో 80,857 మంది రైతులకు రుణమాఫీ జరిగింది**
**-ప్రభుత్వ ఆసుపత్రులలో 85 శాతం ప్రసవాలు జరుగుతున్నాయి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

సంగారెడ్డి, సెప్టెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి కోరారు. జిల్లా పరిషత్ జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జయ పాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, పంచాయితీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, ఆర్ అండ్ బి, హౌసింగ్, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనార్టీ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలకు సంబంధించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన వివరాలు ఆయా శాఖల అధికారులు ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ, జిల్లాలో 80,857 మందికి రుణమాఫీ జరిగిందని, సుమారు 60 వేల మంది రైతులకు 358 కోట్ల రూపాయలు కొత్త పంట రుణాలు ఇప్పించామని తెలిపారు. జిల్లాలో రుణమాఫీ జరిగిన వారందరికీ తిరిగి కొత్త రుణాలు అందిస్తున్నామని, రెగ్యులర్ క్రాప్ లోన్స్ 70 శాతం పూర్తయిందని తెలిపారు. ఎప్పటికపుడు మానిటరింగ్ చేస్తూ అవసరమైనన్ని ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 85 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయన్నారు . సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక క్యాంపులు పెట్టాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. ప్రజా ప్రతినిధులు భాగస్వాములై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.శాసన మండలి సభ్యులు ( ఓఆ) యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదని, అందుకు సముచిత వేదిక జడ్పీ సమావేశన్నారు. అభివృద్ధి సంక్షేమం పరంగా తెలంగాణ వచ్చాక ఏ విధంగా ఉన్నదన్నది ప్రజల వద్దకు వెళ్లి చెప్పాల్సిన బాధ్యత మన అందరిదని అన్నారు. కెసిఆర్ లాంటి మంచి నాయకుడు చేస్తున్న అభివృద్ధికి బహుమతిగా, వారి నాయకత్వాన్ని గెలిపించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట- విప్ గంప గోవర్ధన్



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చెప్పారు. శనివారం మండలంలోని గుర్జకుంటా, ర్యాగాట్లపల్లి, గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. చిన్న గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వారి మాటలను ప్రజలు తిరస్కరించాలని కోరారు. కుల సంఘాలు, పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలోనే స్థలాలను కేటాయించి ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. లక్ష రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వాలు గ్రామాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా 24 గంటల కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అమలు కాని హామీలను ప్రజలకు వివరిస్తూ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మా నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామచంద్రన్, సిద్ధిరామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు రాజమౌళి, ఆయా గ్రామాల సర్పంచులు మనోహర రమేష్ రెడ్డి, రామేశ్వర్ పల్లి సొసైటీ అధ్యక్షులు నాగార్తి భూమి రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు మాధవి బలరాం, పార్టీ నాయకులు స్వామి, గోపాల్, శ్రీనివాస్, భూమయ్య, సత్యనారాయణ, రమేష్ రెడ్డి, నారాయణ, మల్లేశం, రాజిరెడ్డి, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి వేముల శంకుస్థాపనలు



నిజామాబాద్, సెప్టెంబర్ 23:రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.25లక్షలతో చేపట్టిన సంత మల్లన్న దేవాలయం షెడ్ కు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 2.20కోట్లతో చేపట్టిన సంతమల్లన్న దేవాలయం గిరి ప్రదక్షిణ రోడ్ కు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 8.10కోట్లతో అంక్సాపూర్ నుండి వేల్పూర్ డబుల్ లైన్ రోడ్ కు, రూ.40లక్షలతో అంక్సాపూర్ నుండి వడ్డెర కాలనీ వయా సంత మల్లన్న రోడ్ కు, రూ.20లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ పనులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.

# భారత మండపంలో జి-20 కార్యనిర్వాహకులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ భారత మండపంలో జి-20 కార్యనిర్వాహక బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ- జి-20ని విజయవంతంగా నిర్వహించడంపై వెల్లువెత్తుతున్న ప్రశంసల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో కార్యభారం స్వీకరించి కీలక పాత్ర పోషించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విస్తృత ప్రణాళిక-అమలు ప్రక్రియను ప్రస్తావిస్తూ- కార్యనిర్వాహకులంతా తాము అనుసరించిన విధానాలను, అనుభవాలను అక్షరబద్ధం చేయాల్సిందిగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈ విధంగా రూపొందించే అనుభవ పత్రం భవిష్యత్ కార్యక్రమాలకు మార్గదర్శకాల రూపకల్పనలో కరదీపిక కాగలదని ఆయన చెప్పారు.

కార్యభారం వహించడంలోగల ప్రాధాన్యం గుర్తించడంతోపాటు అందులో తామే కేంద్రకమనే భావన ప్రతి ఒక్కరిలో ఉండటం ద్వారానే ఇంతటి బృహత్ కార్యక్రమాల విజయ రహస్యం అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ బాధ్యతలు నిర్వర్తించి వారంతా ఇష్టాగోష్ఠిగా సమావేశమై తమతమ శాఖల అనుభవాలను పంచుకోవాలని సూచించారు. ఇది వారివారి పనితీరును విస్తృత దృక్పథంలో విశ్లేషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇతరుల కృషి గురించి ఒకసారి తెలుసుకుంటే, అది మన స్వీయ మెరుగుదలకు తోడ్పడి, ముందడుగు వేయిస్తుందని చెప్పారు. "నేటి కార్యక్రమ ప్రధానాంశం కార్మికుల ఐక్యత.. మీరే కాదు... నేనూ శ్రామికుడినే" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

దైనందిన కార్యాలయ విధుల్లో సహోద్యోగుల సామర్థ్యాలేమిటో మనకు తెలియవన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో కలసిమెలసి పనిచేస్తున్నపుడు అడ్డం-నిలువు-సమాంతర ఒంటెద్దు పోకడలన్నీ మటుమాయమై జట్టు స్ఫూర్తి వెల్లివిరుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఉదాహరిస్తూ- అన్ని శాఖల్లో ఆ తరహా సమష్టి కృషి సాగాలని సూచించారు. తద్వారా ప్రాజెక్టులన్నీ పనుల్లా కాకుండా పండుగలా మారుతాయని చెప్పారు. ఆ విధంగా సమష్టి స్ఫూర్తికి ఎంతో బలం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యాలయ అధికార దర్పం నుంచి బయటపడి, సహోద్యోగుల బలాబలాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఉన్నతాధికారులకు హితవు పలికారు.

మానవ వనరులు, అనుభవజ్ఞాన దృక్కోణంతో కార్యక్రమాలు విజయవంతం కావడంలోనని ప్రాముఖ్యాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఒక కార్యక్రమం మొక్కుబడిగా సాగడం కన్నా ప్రణాళికబద్ధంగా పూర్తయినపుడు అది చాలా విస్తృత ప్రభావం చూపుతుందన్నారు. ఈ మేరకు కామన్వెల్త్ క్రీడలను ఉదాహరిస్తూ- అది దేశానికి ఒక ముద్రను సాధించే గొప్ప అవకాశం. అందుకు భిన్నంగా దానివల్ల అందులో పాల్గొన్న వారితోపాటు దేశం పరువు కూడా పోయింది. అంతేగాక పాలన వ్యవస్థలో ఒక విధమైన నిరుత్సాహం నింపింది. అయితే, ప్రస్తుత జి-20 సంచిత ప్రభావం దేశం శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటడంలో విజయం సాధించింది. "ఈ విజయంపై సంపాదకీయాల్లో లభించే ప్రశంసలతో పోలిస్తే- ఎంతటి బృహత్ కార్యక్రమాన్నయినా నేడు అత్యుత్తమ రీతిలో అలవోకగా నిర్వహించగలమనే విశ్వాసం నా దేశానికి కలగడమే నాకు ఎనలేని సంతోషం కలిగిస్తోంది" అని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

విపత్కర పరిస్థితులు తలెత్తినపుడు భారత్ తొట్టతొలుత స్పందించి, చేయూతకు సదా సిద్ధంగా ఉంటుందనే దృఢ విశ్వాసం నేడు ప్రపంచ దేశాల్లో నెలకొన్నదని ప్రధాని వివరించారు. ఈ మేరకు నేపాల్ భూకంపం, ఫిజీ-శ్రీలంకలలో తుఫాను బీభత్సం సమయాల్లో అవసరమైన సామగ్రి తరలించడాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా మాల్దీవ్స్‌లో విద్యుత్తు-జల సంక్షోభం, యెమెన్ నుంచి ఆపన్నుల తరలింపుసహా టర్కీ భూకంపం వంటి వైపరీత్యాల వేళ భారత్ ఆపన్న హస్తం అందించిందని పేర్కొన్నారు. మానవాళి సంక్షేమానికి భారతదేశం సదా అండగా నిలుస్తూ ఆపత్సమయాల్లో చేయూతకు సిద్ధంగా ఉంటుందనే వాస్తవాన్ని ఇవన్నీ నిరూపిస్తున్నాయని ఆయన చెప్పారు. జోర్డాన్‌లో భూకంపం సంభవించిన పరిస్థితిలో అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకపోయినా, మరోవైపు జి-20 శిఖరాగ్ర సదస్సు కొనసాగుతుండగా సహాయక చర్యల సన్నాహాలు చేపట్టడాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. కాగా, ఈ సమావేశంలో మంత్రులు, సీనియర్ అధికారులంతా వెనుక కుర్చీల్లో ఆసీనులు కాగా, క్షేత్రస్థాయి సిబ్బంది ముందువరుసలో? ఉండటాన్ని ప్రధాని ప్రస్తావించారు. "నా పునాది బలంగా ఉందన్న హామీ ఇస్తున్న ఈ ఏర్పాటు నాకెంతో ఆనందమిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

మనం ఇంకా మెరుగుపడటం కోసం మరింతగా అంతర్జాతీయ పరిస్థితులకు అలవాటు పడాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఇప్పుడు ప్రపంచ విధానం, సందర్భం మన యావత్ కృషినీ గమనంలో ఉంచుకోవాలన్నారు. జి-20 నేపథ్యంలో లక్ష మంది కీలక విధాన నిర్ణేతలు భారత్‌ను సందర్శించారని, వారు తిరుగు ప్రయాణంలో భారత పర్యాటక దూతలుగా వెళ్లారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది చక్కగా కృషి చేయడమే ఈ పర్యాటక దౌత్యానికి బీజం వేసిందన్నారు. పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కడానికి ఇది సరైన తరుణమన్నారు. ఈ సందర్భంగా వారందరితోనూ ముచ్చటించిన ప్రధాని వారి అనుభవాలను ఎంతో శ్రద్ధతో విన్నారు.

జి-20 సదస్సు విజయవంతం కావడంలో దోహదం చేసిన దాదాపు 3000 మంది ఈ ఇష్టాగోష్ఠిలో పాల్గొన్నారు. వీరిలో వివిధ మంత్రిత్వ శాఖల క్లీనర్లు, డ్రైవర్లు, వెయిటర్లు, ఇతరత్రా సిబ్బందిసహా సదస్సు సజావుగా సాగేలా క్షేత్రస్థాయిలో కృషిచేసిన వారంతా ఉన్నారు. అలాగే ఆయా శాఖల మంత్రులు, అధికారులు కూడా ఇందులో పాలుపంచుకున్నారు.

# స్వచ్ఛత ఉద్యమంపై ప్రచారం చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన 13 ఏళ్ల సునిధి జంగిద్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:భారత ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్, రాబోయే తరాల కోసం సురక్షితమైన, పరిశుభ్రమైన, వ్యర్థ రహిత భారతదేశాన్ని నిర్మించడానికి రూపొందించిన కార్యక్రమం. స్వచ్ఛ భారత్ కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో, దేశ ప్రజలంతా స్వచ్ఛత ఉద్యమంలో భాగస్వాములు అవుతున్నారు, ముందుకు నడిపిస్తున్నారు.

రాజస్థాన్‌లోని కేక్డీ నగర్ పరిషత్‌లో నివశించే సునిధి జంగిద్ ఒక యువ నాయకురాలు, స్వచ్ఛత ప్రచారకర్త. స్వచ్ఛత ఉద్యమం కోసం స్థానికంగా ఆమె చేసిన ప్రయత్నాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. తన తోటివారితో పాటు పెద్దలను కూడా స్వచ్ఛత ప్రచారంలో పాల్గొనేలా ఆమె ప్రోత్సహించింది, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించింది. 13 ఏళ్ల సునిధి జంగిద్, కెక్డి పట్టణంలో 8వ తరగతి చదువుతోంది. పారిశుద్ధ్యం గురించి తన తోటివారిలో అవగాహన పెంచడానికి సమాచారం, విద్యను మాధ్యమాలుగా చేసుకుంది. 2023 మార్చిలో జరిగిన స్వచ్ఛోత్సవ్ నుంచి స్వచ్ఛ భారత్ ప్రచారకర్తగా తన వంతు పాత్రను పోషిస్తున్న సునిధి, ఉపయోగించిన శానిటరీ ప్యాడ్‌ల నిర్వహణ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తోంది.

ఈ నెల 17న, స్వచ్ఛత పఖ్వాడా - స్వచ్ఛత హి సేవ ప్రచారంలో భాగంగా నిర్వహించిన 'ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0'లో (ఐఎస్ఎల్ 2.0) సునిధి తన ఆలోచనలను స్థానికులకు, విద్యార్థులకు వివరించింది. ఐఎస్ఎల్ 2.0 కింద జరిగిన వివిధ కార్యక్రమాల్లో 500 మందికి పైగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి కెక్డి మున్సిపాలిటీ ఉన్నతాధికారి కమలేష్ కుమార్ సాహు అధ్యక్షత వహించారు. అంత పెద్ద సమావేశాన్ని ఉద్దేశించి సునిధి ప్రసంగించింది. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడం, తడి చెత్తతో ఎరువులు తయారు చేయడం, ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌ను బహిష్కరించడం, ఉపయోగించిన శానిటరీ ప్యాడ్‌ల నిర్వహణ, వ్యర్థాల విభజన వంటి పారిశుద్ధ్యానికి సంబంధించిన ఉత్తమ పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తూ చాలా స్పష్టంగా మాట్లాడింది. స్వచ్ఛత అంటే ఏంటి, అది మనందరికీ ఎంత ముఖ్యమో వివరిస్తూ ఆమె రాసిన 'మనే సాఫ్ సఫాయ్ ప్యారీ లగే' (మేము శుభ్రతను ప్రేమిస్తాం) అనే పాటను పాడింది.

**ఆహ్వానం**

**ప్రముఖ తత్వకవి ఉదారి నాగదాసు స్మారక సాహిత్య పురస్కార ప్రదానోత్సవం**

తేదీ : 24-09-2023 ఆదివారం

సమయం : సాయంత్రం 04-00 గం.లకు

వేదిక : జిల్లా పరిషత్ సమావేశ మందిరం, ఆదిలాబాద్

సభాధ్యక్షులు : సాముల వీరన్న

ముఖ్య అతిథి : కెప్టెన్ జగ్‌రాం అంతర్వేది

పురస్కార గ్రహీత : డా. పసుగు నరసింహారెడ్డి

ఆత్మీయ అతిథులు : డా. రూప్ కుమార్ డబ్బీకార్

మధుసూదన్ రావు

సాముల రాజవర్ధన్

నిర్వాహకులు

డా॥ ఉదారి నారాయణ 9441413666

ఉదారి కృష్ణమాచారి ,ఉదారి శేషన్న ( పంతులు)

ఉదారి రమేష్, ఉదారి దయానంద్, ఉదారి శ్రీనివాస్.

# ఆర్థిక సమ్మిళితం, అధిక ఉత్పాదకత కోసం డిజిటల్ పౌర మౌలిక సదపాయాలపై న్యూఢిల్లీలో అంతర్జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, అంతర్జాతీయ ద్రవ్య నిధి, ఆసియా మరియు పసిఫిక్ విభాగం సహకారంతో దక్షిణాసియా ప్రాంతీయ శిక్షణ మరియు సాంకేతిక సహాయ కేంద్రం మద్దతుతో ఆర్థిక సమ్మిళితం అధిక ఉత్పాదకత కోసం డిజిటల్ పౌర మౌలిక సదపాయాలపై అంతర్జాతీయ సదస్సు న్యూఢిల్లీలో జరిగింది. ఈ హైబ్రిడ్ మోడ్ లో జరిగిన ఈ ఈవెంట్ లో సెక్రటరీ (ఆర్థిక వ్యవహారాలు), ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రధాన ఆర్థిక సలహాదారు, భారత ప్రభుత్వం; ఐ ఎం ఎఫ్ మరియు ప్రపంచ బ్యాంకు నుండి సీనియర్ నిపుణులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆసియా, ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్యంలోని 100 దేశాలకు చెందిన ప్రతినిధులు పరీక్ష ఆన్లైన్ లో చేరారు.

ఈ సెమినార్ సహాభ్యాసాన్ని పెంపొందించడానికి, ప్రపంచ ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి మరియు ఆర్థిక సమ్మిళితం మరియు ఉత్పాదకతను అభివృద్ధి చేయడంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం లో సహకారాన్ని ప్రోత్సహించడానికి ఒక వేదికగా పనిచేసింది.

ఇండియా స్టాక్‌ను ప్రపంచ స్థాయి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా అభివృద్ధి చేయడంలో భారతదేశం యొక్క అద్భుతమైన ప్రయాణం యొక్క సమగ్ర అవలోకనాన్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అందించింది.

ఇది భారతదేశంలో డిజిటల్ ఆవరణాన్ని మార్చడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ పరివర్తనకు శక్తివంతమైన పాఠాలను అందిస్తుంది. ఐ ఎం ఎఫ్ యొక్క పేపర్ "భారతదేశం యొక్క డిజిటల్ ప్రస్థానం నుండి ప్రయోజన పాఠాలు - స్టాకింగ్ అప్ ది బెనిఫిట్స్: లెసన్స్ ఫ్రమ్ ఇండియాస్ డిజిటల్ జర్నీ" ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో 87% పైగా పేద కుటుంబాలను సమర్థవంతంగా చేరుకోవడానికి భారతదేశం యొక్క ప్రత్యక్ష ప్రయోజన బదిలీ యంత్రాంగాన్ని ప్రశంసించింది, డిజిటల్ మార్గాల ద్వారా అవసరమైన సేవలను అందించగల భారతదేశ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.

సెమినార్‌లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సమ్మిళితం అధిక ఉత్పాదకతను మెరుగుపరచడం కోసం ప్రపంచ బ్యాంక్ జీ 20 విధాన సిఫార్సులను సమర్పించింది.

ఈ సిఫార్సులను ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జీ 20 నాయకుల సదస్సు ఆమోదించింది. ఈ సిఫార్సులు ఆర్థిక సమ్మిళితం సాధించడంలో మరియు ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో డి పీ ఐ ల సామర్థ్యాన్ని పెంచడానికి దేశాలకు కార్యాచరణ అంతర్దృష్టులు మరియు అనుకూలీకరించదగిన వ్యూహాలను అందిస్తాయి.

భారతదేశం యొక్క డిజిటల్ ప్రయాణం నుండి అంతర్దృష్టులను కార్యదర్శి (ఆర్థిక వ్యవహారాలు) పంచుకున్నారు. డిజిటల్ మరియు ఆర్థిక సమ్మిళితాల అంతరాలను తొలగించడంలో సాధారణ, ఉన్నతీకరణ మరియు స్థిరమైన పరిష్కారాలుగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు. విజ్ఞాన పంపిణీ, సామర్థ్య నిర్మాణం, అంతర్జాతీయ డిపిఐల అనుసంధానాలను ద్వారా డిపిఐని అభివృద్ధి చేయడానికి ముందున్న మార్గాన్ని ముఖ్య ఆర్థిక సలహాదారు చర్చించారు.

సెమినార్‌లో పరిశ్రమ నిపుణులు, జెరోధా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ నితిన్ కామత్ మరియు ఎక్‌స్టెప్ ఫౌండేషన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ వర్మ మధ్య చర్చలు జరిగాయి. డిపిఐల స్వీకరణ ద్వారా ఆవిష్కరణ, పోటీ మరియు ఆర్థిక చేరికల మార్గంపై వారి అంతర్దృష్టులు వెలుగునిస్తాయి. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై అంతర్జాతీయ సెమినార్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో భారతదేశ నాయకత్వాన్ని మరియు సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో దాని నిబద్ధతను ప్రదర్శించింది. ఈ కార్యక్రమం అంతర్జాతీయ సహకారం మరియు విజ్ఞాన భాగస్వామ్యానికి వేదికగా పనిచేసింది. సుస్థిరమైన అభివృద్ధి కోసం డిపిఐలను ఉపయోగించుకునే ప్రపంచ ఎజెండాను మరింత ముందుకు తీసుకెళ్లింది.

# మహిళా సంఘాల భాగస్వామ్యంతోనే 100% పారిశుధ్యం

**-జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్**

హైదరాబాద్, సెప్టెంబర్ 23: గ్రేటర్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేసే విధంగా రుణాలు అందించాలని కమిషనర్ రొనాల్డ్ రాస్ పేర్కొన్నారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నగరంలో అమలు చేస్తున్న పథకాలపై కమిషనర్ శుక్రవారం సమీక్షించారు. శానిటేషన్‌లో మహిళా సంఘాలకు నిర్మాణాత్మకంగా, సహజంగా అందించే విధంగా కృషి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. నగరంలో పలు కాలనీలలో ఇంటి చెత్తను ఇష్టానుసారంగా పడేయకుండా స్వచ్ఛ ఆటోలో వేసే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించారు. స్లమ్ లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధులు వారి వారి సంఘం సభ్యులు స్వచ్ఛ ఆటోకు చెత్తను అందిస్తున్నారో లేదో పరిశీలన చేయాలని, అసలు వారు ఎందుకు ఆటోలో ఇంటి చెత్తను వేయడం లేదో పరిశీలించాలన్నారు. ప్రతి ఒకరు ఇంటి చెత్తను గార్బేజ్ పాయింట్ వద్ద గాని, ఇంకొక చోట గాని ఇష్టానుసారంగా వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## బ్యాంక్ లింకేజ్‌తో లక్ష్యానికి చేరువ కావాలి

బ్యాంక్ లింకేజ్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని మించి అధికంగా అందించాలని కమిషనర్ తెలిపారు. బ్యాంక్ లింకేజ్‌లో అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌జీ నెలవారి సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చించుకోవాలన్నారు. ఫైనాన్షియల్ విషయాలు కూడా చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. తీసుకున్న రుణాలకు ఏం వ్యాపారం చేసుకుంటున్నారో వివరాలు కూడా సేకరించాలని తెలిపారు. మహిళా ఆర్థిక స్వావలంబనకు బ్యాంక్ లింకేజ్ ఆర్థిక సహాయం అందించాలన్నారు. స్ట్రీట్ వెండర్లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని, వారికి ఐడీ కార్డులు జారీ చేయాలన్నారు. రుణాల మంజూరు ఎప్పటి కప్పుడు చేయించాలని అధికారులను ఆదేశించారు. స్లమ్ లెవెల్, టౌన్ లెవెల్ ఫెడరేషన్‌లకు స్వయం ఉపాధి పథకాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. సీనియర్ సిటిజన్‌ల దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఓటు హకు లేని వారికి ఓటరుగా నమోదు చేయించి ఓటు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ చంద్రారెడ్డి, పీడీ సౌజన్య, విజయలక్ష్మి, పిఓలు పాల్గొన్నారు.

# ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక అభివృద్ధి చేయడం అనే అంశంపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ సుధాంష్ పంత్ అధ్యక్షతన జాతీయ సదస్సు




హైదరాబాద్, సెప్టెంబర్ 23:ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక అభివృద్ధి చేయడం అనే అంశంపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ సుధాంష్ పంత్ అధ్యక్షతన ఈరోజు జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి కూడా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఆరోగ్య కార్యదర్శి పట్టణ స్థాయిలో ప్రాథమిక, ద్వితీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. మహారాష్ట్ర, గుజరాత్‌లోని స్థానిక పట్టణ సంస్థలు అందిస్తున్న నాణ్యత గల ఆరోగ్య సేవలను ఆయన ప్రస్తావించారు. పట్టణ స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పట్టణ స్థానిక సంస్థల సహకారం, భాగస్వామ్యంతో పటిష్టమైన ఆరోగ్య సేవలు అందించడానికి వీలవుతుందన్నారు. ఈ విధానం వల్ల పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యతతో కూడిన ఆరోగ్య సేవలు అందుతాయని శ్రీ సుధాంష్ పంత్ అన్నారు. ఆరోగ్య సేవలు అందించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కలిసి అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల శ్రీ సుధాన్ష్ పంత్ హర్షం వ్యక్తం చేశారు. "ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ / రాష్ట్ర బృందాలు కలిసి పనిచేయడం ద్వారా పట్టణ జనాభా కోసం మరింత స్థిరమైన, ఆరోగ్యకరమైన, సురక్షితమైన పట్టణ వాతావరణం అభివృద్ధి అవుతుంది" అని ఆయన అన్నారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించే అంశంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అన్ని రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, అమలు జరుగుతున్న ఉత్తమ విధానాలపై విస్తృతంగా చర్చలు, సంప్రదింపులు జరపాలని ఆయన సూచించారు.

కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల రంగం పటిష్టం కావాలని అన్నారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల పని తీరును ప్రశంసించిన శ్రీ మనోజ్ భౌగోళిక అవసరాలకు అనుగుణంగా ఆరోగ్య సంరక్షణ సేవలను సమన్వయంతో అమలు చేయాలన్నారు.

ఈ సదస్సులో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి ఎల్. చాంగ్సన్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ విశాల్ చౌహాన్, నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేజర్ జనరల్ (ప్రొఫెసర్) అతుల్ కొత్వాల్,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, కేంద్ర,రాష్ట్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు ప్రభుత్వ అధికారులు, ప్రధాన కార్యదర్శులు వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూఎస్ ఎయిడ్ మిషన్ డైరెక్టర్, శ్రీమతి వీణా రెడ్డి, పాత్ కంట్రీ డైరెక్టర్, డా. నీరజ్ జైన్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జీవో 142 రద్దుకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో డిఎంఅండ్‌హెచ్‌ఓకు వినతిపత్రం



హన్మకొండ, సెప్టెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): ఈరోజు టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపుమేరకు వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ సమక్షంలో వైద్య ఆరోగ్యశాఖలో రేషనలైజేషన్ కొరకు జారీచేసిన జీవో నెంబర్ 142 ను వెంటనే రద్దు చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో రేషనలైజేషన్ కొరకు జారీ చేయబడిన జీవో నంబర్ 142 పూర్తిగా అశాస్త్రీయంగా అసంబద్ధంగా చేయడం జరిగిందని మరియు ఉద్యోగ సంఘాలతో ఏమాత్రం చర్చించకుండా అధికారుల ఇష్టానుసారం జారీ చేసిన జీవో వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీని ద్వారా ఉ ద్యోగులు తీవ్ర భయాందోళన చెందుతూ,మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కావున ఈ 142 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యోగులు దశలవారీగా ఆందోళన చేపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, హన్మకొండ జిల్లా సహాధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, డిప్యూటీ డెమోలు అనిల్, రాజ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు మధు, వంగ రవీందర్, మెడికల్ ఫోరమ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శరత్ బాబు, సిటీ యూనిట్ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, రవీందర్, నాగేశ్వరరావు, రమేష్, కిషన్, సంగెం యూనిట్ అధ్యక్షకార్యదర్శి కిరణ్, నవీన్, నెక్కొండ కార్యదర్శి అజార్, మెడికల్ ఫోరం ఉపాధ్యక్షులు రాధిక, జిల్లా బాధ్యులు నాగిరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శంకర్, కిరణ్, చిరంజీవి, కుమార్, పద్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కు రూ.50 కోట్లు మంజూరు-సీఎం చిత్రపటానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాలాభిషేకం



నిర్మల్, సెప్టెంబర్ 23:నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.50 కోట్ల టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులను కేటాయించిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. నిర్మల్ పట్టణాభివృద్ధికి రూ.50 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్పారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అడిగిన వెంటనే నిర్మల్ పట్టణాభివృద్ధికి రూ.50 కోట్ల నిధులను కేటాయించారన్నారు. నిర్మల్ పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేక నిధులు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో ఊతమిస్తాయన్నారు. సమగ్ర ప్రణాళికతో నిధులను సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ నిధులతో ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించడంతో పాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.

ప్రతి వార్డుకు సీసీ రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ రాజీపడకుండా విడుదల చేసిన నిధులతో అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తామని వివరించారు.

ఈ నిధులతో రూ. 9.80 కోట్లతో 42వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, రూ.5 కోట్లతో నూతన పురపాలక భవన నిర్మాణం, రూ.4 కోట్లతో ఎన్టీఆర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం ఏ మల్టీపర్పస్ హాల్, రూ.2 కోట్లతో ధర్మసాగర్ చెరువు వద్ద మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్, రూ.3కోట్లతో ధర్మసాగర్ -మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి ఏ రూ.1.50 కోట్లతో బంగల్‌పేట్ చెరువు (కట్ట విస్తరణ), రూ.2 కోట్లతో ఇబ్రహీం చెరువు బండ్ వైడెనింగ్ (కట్ట విస్తరణ), రూ.2.50 కోట్లతో పాత ఎమ్మార్వో కార్యాలయం వెనుక పార్కు అభివృద్ధి, ఇతర చెరువుల అభివృద్ధి, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, సామాజిక భవనాలు, వైకుంఠ ధామాలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. టెండర్లు పూర్తి కాగానే పనులను వేగంగా చేయించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిలర్లు, అధికారులు సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

# వివేక్‌రామస్వామితో డిన్నర్.. ఒక్కొక్కరి నుంచి 50వేల డాలర్లకుపైనే వసూలు..!

హైదరాబాద్, సెప్టెంబర్ 23: అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే నిర్వహించిన ఓ సర్వేలో.. అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో రిపబ్లికన్ పార్టీ తరఫున మొదటి స్థానంలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉండగా.. రెండో స్థానంలో వివేక్ రామస్వామి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రచారానికి కొందరు సిలికాన్ వ్యాలీ వ్యాపారవేత్తలు నిధుల సేకరణ చేపడుతున్నారు.

ఇందులో భాగంగానే ఈనెల 29వ తేదీన ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు రామస్వామి ముఖ్య అతిథిగా హాజరుకాబోతున్నారు.

శాన్ ఫ్రాన్సిస్కోలోని బే ఏరియాలో ఉన్న సోషల్ క్యాపిటల్ సంస్థ సీఈవో చామత్ పలిహాపిటియా నివాసంలో ఈ విందును నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 10లక్షల డాలర్ల నిధులు సమీకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే డిన్నర్ పార్టీకి హాజరయ్యే వారి వద్ద నుంచి ఒక్కొక్కరి నుంచి భారీగా వసూలు చేయనున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. డిన్నర్‌లో పాల్గొనాలనుకునేవారి వద్ద నుంచి 50 వేల డాలర్లు వసూలు చేయనున్నట్లు తెలిసింది.

అంటే మన భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.41లక్షలన్నమాట. ఈ డిన్నర్ ఇన్విటేషన్ సంబంధించిన కరపత్రం ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.

# శ్రీలంక నావికాదళంతో కలిసి డైవ్ శిక్షణ విన్యాసాలు పూర్తి చేసుకొని..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:శ్రీలంక నావికాదళంతో కలిసి వారం రోజుల పాటు డైవ్ ట్రైనింగ్ విన్యాసం పూర్తి చేసుకొని ఇండియన్ నేవీ డైవింగ్ సపోర్ట్, సబ్‌మెరైన్ రెస్క్యూ వెసెల్ ఐఎన్ఎస్ నిరీక్షక్ 21 సెప్టెంబర్ 2023న ట్రింకోమలీ నుండి బయలుదేరింది. రెండు దేశాల నౌకాదళాల డైవింగ్ బృందాలు విస్తృతమైన నౌకాశ్రయం, సముద్ర డైవింగ్ కార్యక్రమాలను చేపట్టాయి. దీనికి తోడు సిబ్బంది, ఎస్.ఎల్.ఎన్. సిబ్బంది మధ్య పరస్పర ఆసక్తికి సంబంధించి.. వివిధ అంశాలపై సిబ్బందికి క్రాస్ ట్రైనింగ్‌తో సహా అనేక పరస్పర అంశాలపై చర్చలు జరిగాయి. ట్రింకోమలీలోని జూనియర్ కమాండ్ & స్టాఫ్ కాలేజ్ అధికారులు ఓడను సందర్శించారు, వారికి ఓడ యొక్క సంతృప్త డైవింగ్ సామర్థ్యం గురించి వివరించారు. తూర్పు నౌకాదళ కమాండర్ రియర్ అడ్మిరల్ పిడిఎస్ డి సిల్వా ఓడను సందర్శించి, ఎస్ఎల్ఎన్ డైవర్లకు శిక్షణ ఇవ్వడానికి భారత నావికాదళం అందిస్తున్న సహాయాన్ని అభినందించారు. రెండు నౌకాదళాల మధ్య అత్యుత్తమ విన్యాసాలు, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. శిక్షణ కార్యక్రమాలతో పాటు, ట్రింకోమలీలోని నిరుపేద పిల్లల పాఠశాలలో సామాజిక ఔట్రీచ్ కార్యకలాపం జరిగింది. అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా డచ్ బీచ్‌లో సంయుక్త బీచ్ క్లీనప్ డ్రైవ్ చేపట్టారు. ఐక్యత మరియు ఆరోగ్యం యొక్క ప్రదర్శనలో శ్రీలంక నావికాదళ సిబ్బందితో ఉమ్మడి యోగా సెషన్ మరియు స్నేహపూర్వక బాస్కెట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఓడ సందర్శకులకు తెరిచి ఉంది మరియు 1500 మందికి పైగా సిబ్బంది ఓడను సందర్శించారు. ఓడ పర్యటన రెండు నౌకాదళాల మధ్య బలమైన సంబంధాలను మరింత బలోపేతం చేసింది.

# మొట్టమొదటి సారి సర్వ సభ్య సమావేశానికి హాజరైన ఎస్సీ , పారిశ్రామిక అభివృద్ధి



సంగారెడ్డి, సెప్టెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశానికి మొట్టమొదటి సారిగా హాజరైన ఎస్ సీ కార్పొరేషన్ చైర్మన్ నారోత్తం , పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ గార్లను సన్మానించిన జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి , ఎం ఎల్ సీ యాదవ్ రెడ్డి , ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్ , మానిక్ రావు, జిల్లా పరిషత్ సభ్యులు . ఈ సందర్బంగా నారోత్తం , తనవీర్ లు మాట్లాడుతూ , రాష్ట్ర ఎస్సీ ,పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ , మంత్రి హరీష్ రావు గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శంషాబాద్‌లో అత్యవసరంగా దిగిన ఖతార్ విమానం

హైదరాబాద్, సెప్టెంబర్ 23:శంషాబాద్ విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్‌కు చెందిన విమానం అత్యవసరంగా దిగింది. ఖతార్‌లోని దోహా నుంచి నాగ్‌పూర్ వెళ్తున్న విమానం శనివారం ఉదయం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. నాగ్‌పూర్‌లో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో విమానాన్ని హైదరాబాద్‌కు దారిమళ్లించారు. దీంతో విమానాన్ని శంషాబాద్‌లో దించినట్లు అధికారులు తెలిపారు.

విమానంలో 300 మంది ప్రయాణికులు ఉన్నారని, అంతా క్షేమంగానే ఉన్నారని చెప్పారు. వారికి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కాగా, తమను గమ్యస్థానానికి కాకుండా మధ్యలోనే దించడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ముందుగానే చూసుకుంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని మండిపడ్డారు.

# నేలకొండపల్లిలో ప్రసాద రెడ్డి పర్యటన

## - వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

## - విరాళాలు అందజేత



ఖమ్మం, సెప్టెంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి నేలకొండపల్లి మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. మండపానికి రూ. 5వేల చొప్పున ప్రతి మండపానికి విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటి ప్రసాద రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో ప్రసాద రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, చెరుకు స్వర్ణ, పాకాలి కాంతారావు, కొమ్మినేని విజయ్, పగిళ్ల పృథ్వి, పుల్లమ్మ, రామకృష్ణ, జాన్ రెడ్డి, శ్రీనాథ్, మామిడి వెంకన్న, చిలకల సీత, మధు తదితరులు ఉన్నారు.

# నిమజ్జనం పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండండి

## -పోలీసులకు సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 23: గణేశ్ నవరాత్రులు, నిమజ్జనాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి పోలీసు అధికారులు గణేశ్ మండపాల వద్ద తప్పనిసరిగా బందోబస్తును పర్యవేక్షించాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం అర్ధరాత్రి తరువాత ఆయన ఓల్డ్‌సిటీలోని హుస్సేనీ ఆలం, కామాటిపురా, మొఘల్‌పురా తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించారు. అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, మండపాల నిర్వాహకులతో మాట్లాడారు.పాయింట్ బుక్కులలో సంతకాలు చేశారు. వినాయక నిమజ్జనాలు పూర్తయ్యే వరకు అధికారులు రాత్రి వేళల్లో బందోబస్తులో పాల్గొంటూ మండపాల వద్ద వివరాలు సేకరిస్తూ ప్రజల భద్రత విషయమై మేమున్నామనే భరోసానివ్వాలని సూచించారు. అలాగే పరిసరాలలో నిమజ్జనానికి తరలివచ్చే విగ్రహాల ర్యాలీలను పరిశీలిస్తుండాలని, తెల్లవారుజాము వరకు ఈ ర్యాలీలు కొనసాగుతుండటంతో ప్రతి ఒక్క అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


ఆహ్వానం

'అమ్మయాది' పెండెం ఫౌండేషన్

(సాహిత్య, సామాజిక, విద్య, కళా సేవాసంస్థ )

12వ వార్షికోత్సవం

ప్రముఖ సాహితీవేత్త, అభ్యుదయ వక్త
తెలంగాణ రచయితల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు
డా॥ నాళేశ్వరం శంకరం గారికి
'అమ్మయాది' జీవన సాఫల్య పురస్కారం
మరియు
కవులకు, ఉపాధ్యాయులకు
పురస్కార ప్రదానం

వేదిక: రైతు వేదిక ప్రాంగణం, బ్రాహ్మణపల్లి
మం॥ గుండాల, జి॥ యాదాద్రి భువనగిరి
తేది: 24-09-2023 (ఆదివారం), ఉదయం 10.30 గం॥లకు

ఆహ్వానించువారు
పెండెం సత్యనారాయణ - లక్ష్మి దంపతులు
వ్యవస్థాపకులు, 'అమ్మయాది' పెండెం ఫౌండేషన్
బ్రాహ్మణపల్లి, మం॥ గుండాల
సెల్: 8247312054, 9704419008
మరియు
పెండెం రామచందర్, పెండెం పరంధాములు
పెండెం సుధర్మ, మచ్చేందర్ - స్వరూప

ఈ కార్యక్రమంలో...

| | |
|---|---|
| సభాధ్యక్షులు | : శ్రీ పెండెం సత్యనారాయణ గారు<br>అధ్యక్షులు, అమ్మయాది పెండెం ఫౌండేషన్ |
| ముఖ్య అతిథి | : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖ సాహితీవేత్త<br>తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు |
| గౌరవ అతిథి | : డా॥ అందెశ్రీ గారు లోకకవి<br>ప్రముఖ సాహితీవేత్త |
| ఆత్మీయ అతిథులు | : శ్రీ ఎం.డి. ఖలీల్ గారు<br>జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, యాదాద్రి భువనగిరి<br>శ్రీమతి బండారు సంధ్య శ్రీనివాస్ గారు<br>సర్పంచ్, బ్రాహ్మణపల్లి<br>శ్రీమతి పాయిలి కవిత శ్రీనివాస్ గారు<br>ఎం.పి.టి.సి. సభ్యులు, బ్రాహ్మణపల్లి - సుద్దాల |
| కార్యక్రమ సమన్వయం | : డా॥ పోరెడ్డి రంగయ్య గారు<br>అధ్యక్షులు, తెలు సాహిత్య సేవా సంస్థ<br>పురస్కార గ్రహీతలు |



జీవన సాఫల్య పురస్కార స్వీకర్త
డా॥ నాళేశ్వరం శంకరం

పాఠశాల నిర్వహణ - విద్యారంగం పురస్కార స్వీకర్త
శ్రీ బండిరాజుల శంకర్ గారు
వ్యవహర్త & ప్రధానాచార్య
శ్రీరామకృష్ణ విద్యాలయం, ఆలేరు
సాహిత్య పురస్కార స్వీకర్త
శ్రీ పెసరు లింగారెడ్డి గారు
కవి, రచయిత, వీరారెడ్డిపల్లి, తుర్కపల్లి మండలం
ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార స్వీకర్త
శ్రీమతి పాశికంటి వెంకటరమణ గారు
ఉపాధ్యాయురాలు, చేర్యాల, సిద్దిపేట జిల్లా
సాహిత్య, సామాజిక సేవా పురస్కార స్వీకర్త
శ్రీ తౌర్ర ఉప్పలయ్య గారు
ఉపాధ్యాయులు, ఆత్మకూరు (యం)

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త - 2022



శ్రీ రామోజు హరగోపాల్ గారు



డా॥ సుద్దాల అశోక్ తేజ గారు
2014



డా॥ కూరెళ్ల విఠలాచార్య గారు
2015



డా॥ తిరునగరి గారు
2016



డా॥ లింగంపల్లి రామచంద్ర గారు
2017



ఆచార్య మసన చెన్నప్ప గారు
2018



శ్రీ బైస దేవదాసు గారు
2019

# మాజీ స్పీకర్ హరీశ్వర్ రెడ్డి పార్థివ దేహానికి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నివాళి



హైదరాబాద్, సెప్టెంబర్ 23:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్వర్‌రెడ్డికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి.. హరీశ్వర్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా హరీశ్వర్‌రెడ్డి కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని మంత్రులు ఓదార్చారు. ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా, శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మరణించారు.

# హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన మలయప్ప స్వామి

తిరుపతి, సెప్టెంబర్ 23:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల (తితిదే) శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఆరో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్ప స్వామి హనుమంత వాహనంపై తిరువాడ వీధుల్లో తిరుగుతూ భక్తులకు అభయం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన హనుమంత వాహన సేవ 10 గంటలకు ముగియనుంది. వాహన సేవల్లో భాగంగా సాయంత్రం 4 గంటలకు స్వర్ణరథంపై శ్రీవారు ఊరేగనున్నారు. మహిళా భక్తులే ఈ రథాన్ని లాగనున్నారు. ఇక రాత్రి 7 నుంచి 9 గంటల వరకు గజ వాహన సేవ నిర్వహించనున్నారు.

# యన్స్ క్లబ్ గణేషుడికి బీఆరేఎస్ నేత 'చల్మెడ' ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 12వ వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహా రావు దర్శించుకున్నారు. ఈ సందర్బంగా మాడపంలో కొలువైన గణేషుడికి బీఆరేఎస్ నేత చల్మెడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నదానం చేశారు. తదనంతరం ఆటో కార్మికులకు చొక్కాల పంపిణీ చేశారు.

అలాగే 27వ వార్డుతో పాటు సెస్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథులను 'చల్మెడ' దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మ శెట్టి విజయ్, ఇప్పపుల అజయ్, బిఆర్ఎస్ నాయకులు తీగల వెంకటేశ్వరరావు, పొలాస నరేందర్, గజానంద రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్షణాల్లోనే ఏడంతస్తుల భవనాలు నేలమట్టం..!

హైదరాబాద్, సెప్టెంబర్ 23: హైదరాబాద్ మదాపూర్‌లోని రహేజా మైండ్‌స్పేస్‌లో రెండు భారీ భవనాలను అధికారులు కూల్చివేశా రు.

అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ సహాయంతో రహేజా మైండ్‌స్పేస్‌లోని నెంబర్ 7, 8 భవనాలను క్షణాల్లోనే అధికారులు నేలమట్టం చేశారు. ఏడు అంతస్తుల్లో ఉన్న భవనాలు క్షణాల్లోనే కూల్చివేశారు. ఎడిపిక్ ఇంజినీరింగ్ సంస్థ భవనాల కూల్చివేతను చేపట్టింది.

అయితే, రెండు భవనాల స్థానంలో కొత్తగా భవనాలు నిర్మించనున్నారు. కొద్దికాలం కిందట భవనాలను నిర్మించారు. పలు సాంకేతిక కారణాలతో భవనాలకు సమస్యలు రావడంతో వాటిని కూల్చివేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ సహాయంతో భారీ ఎత్తున పేలుడు పదార్థాలను వినియోగించి.. పక్కనే ఉన్న భవనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ భవనాలను కూల్చివేశారు.

# కాశీ విశ్వనాథుని దర్శించుకున్న మాజీ క్రికెటర్‌లు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: భారత మాజీ క్రికెటర్‌లు శనివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసిలోని కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కాశీ విశ్వేశ్వర ఆలయంలోని శివ లింగానికి మాల శివుడికి వందనం సమర్పించుకున్నారు.

సచిన్ టెండూల్కర్‌తోపాటు కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకున్న మాజీ క్రికెటర్లలో సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, బీసీసీఐ కార్యదర్శి జయ్ షా, బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఉన్నారు. సచిన్‌తోపాటు వారంతా కూడా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ విషయాన్ని ఆలయ ప్రజా సంబంధాల అధికారి మీడియాకు వెల్లడించారు.

# ముదిరాజ్ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన విఘ్నేశ్వర స్వామి వారిని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన కుంకుమ పూజలో పాల్గొన్నారు. ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ,సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ముఖ్యంగా కుల వృత్తులను నమ్ముకుని జీవనం కొనసాగించే ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. తదనంతరం అర్చకులు ఆయనను ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలు అందజేయగా సంపం నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ ఘన విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, తూం మధు ముదిరాజ్ సంఘం నాయకులు చిక్కుడు మల్లేశం, చెన్నవేని శ్రీనివాస్, బోడిగె దివ్యకాంత్, రేగుల శ్రవణ్ కుమార్, బొడిగే సాయి, బొజ్జ ప్రశాంత్, గౌరవేని నాగరాజు, బైరి రఘు, కీసరి సాయి, చెరుకు కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి- మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 23:ప్రజలతా సుఖశాంతులతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కమలా గార్డెన్స్, ఎర్ర సత్యం చైరస్తా, క్లాక్ టవర్ వద్ద ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద గణేష్ పూజల్లో పాల్గొన్న మంత్రి అక్కడ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏటా వినాయక చవితి పండుగ అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఏటా వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చవితి సందర్భంగా జరిగే ఏర్పాట్ల సమావేశాల నిర్వహణకు కూడా ఇబ్బందులు ఉండేవని? తాము రూ.50లక్షలతో తెలంగాణ చౌరస్తా సమీపంలో రూ.50 లక్షలతో గణేష్ భవన్ ను నిర్మింపచేసి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

రాష్ట్రంలోనే మొట్టమొదటి గణేష్ మనదే కావడం విశేషమన్నారు. గణేష్ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలసి ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వినాయక నిమజ్జనానికి కూడా భారీగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, బీఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షబ్బీర్, కౌన్సిలర్లు కిషోర్, రామ్ లక్ష్మణ్, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు నుంచే ఎన్నికల శంఖారావం మోగించనున్న మోడీ .. జితేందర్ రెడ్డి




మహబూబాబాద్, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): పాలమూరు నుంచే ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల శంఖారావం మోగించనున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన పాలమూరు జిల్లాకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారని, ప్రధాని మోడీ పాలమూరుకు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ ఎన్నికల శంఖారావం పాలమూరు నుంచి ప్రధాని మోడీ మోగియనున్నట్లు తెలిపారు. జి20 సమావేశాలు, చంద్రయాన్ 3, చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ లాంటి అనేక విజయాలను సాధించి ప్రపంచ దేశాల్లో సైతం ప్రఖ్యాత గ్రహించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని సూచించారు. ఎన్నో ఏళ్లుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన మొదటిసారి పాలమూరుకు రావడంతో మహిళల చేత ఘన స్వాగతం పలికి అభినందనలు తెలుపుతామని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు హడావుడిగా పూర్తికాని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించారని ఎద్దేవా చేశారు. 31మోటార్ పంపులు ఉండాల్సిన చోట ఒక 1మోటారుతో ప్రాజెక్టును ప్రారంభించిన పాలమూరు జిల్లా ప్రజలను మరోసారి మోసం చేశారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో గోల్కొండ ఖిల్లా మీద బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ జి మాట్లాడుతూ? ఈనెల 30న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన జిల్లా కేంద్రంలో ఉంటుందని తెలిపారు. దీనికోసం జిల్లా నాయకత్వం క్షేత్రస్థాయిలోని భాజపా కార్యకర్తలు అత్యధికంగా జన సమీకరణ చేపట్టాలని సూచించారు. ఆ తర్వాత మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ? కర్ణాటకలో మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఫార్ములాను తెలంగాణలో అమలు చేస్తోమని చెప్తున్నా ఇక్కడి ప్రజలు వారిని నమ్మడం లేదన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభించి పాలమూరు జిల్లాలోని రైతులకు సాగునీళ్లు ఇచ్చినట్లు హైదరాబాదులో ఎక్కడ చూసినా కటౌట్లు, బ్యానర్లు కట్టి డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ కాంగ్రెస్, బీఆర్ఎస్ జిమ్మిక్కులను ఇక్కడి ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం పాలమూరు జిల్లా కేంద్రం మీదుగా అనేక నేషనల్ హైవేలు పునరుద్ధరణ చేసి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడం జరిగిందన్నారు. ఇక్కడున్న హైవేలను చూస్తే అమెరికాలో ఉన్న రహదారులను సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలు గర్వించే విధంగా చంద్రయాన్- 3ని ప్రయోగించి ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శంగా భారతదేశాన్ని నిలపడం జరిగిందన్నారు. అలాంటి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణలో రావాలని ఇక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి, ఎగ్గని నర్సింలు, పడకుల బాలరాజు, సుదర్శన్ రెడ్డి, మక్తల్ కొండయ్య, జలంధర్ రెడ్డి, జిల్లా నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కృష్ణవర్ధన్ రెడ్డి, క్రిస్టియ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై గెలవాలంటే జతగా పనిచేయాల్సిందే : నాగబాబు హితవు




తిరుపతి, సెప్టెంబర్ 23: "మన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్టు తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తేనే వచ్చే ఎన్నికల్లో గెలవడం సాధ్యవవుతుందని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలి " అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు హితవు చెప్పారు. తిరుపతిలో ఈరోజు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల వారీగా జనసేన కార్యకర్తలతో రెండురోజుల ముఖావఖి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.. తొలిరోజు ఆయన తిరుపతి, శ్రీకాళహస్తి నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తేనే జగన్ ను ఎదుర్కోగలమని, టిడిపి నాయకులను, కార్యకర్తలను మన అధ్యక్షులు చెప్పినట్టు గౌరవించడం మన బాధ్యత అని వివరించారు. రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేస్తూ పది సంవత్సరాలు వేచి ఉన్న కార్యకర్తలు ఎక్కడా తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఆచితూచి వ్యవహరించండన్నారు. మీకు మంచి భవిష్యత్తు మునుముందు రానుందని గుర్తుపెట్టుకోవాలన్నారు.

ధర్మో రక్షిత రక్షితః పవన్ కళ్యాణ్ సిద్ధాంతం అయితే.. ధనమో రక్షిత రక్షితః జగన్ సిద్ధాంతమని అన్నారు. వ్యవస్థలను పోలీసు అధికారులను మేనేజ్ చేయడంలో జగన్ దిట్ట.. పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా అధికారులకు ఆరు నెలలు సమయం ఇస్తున్నాం.. వారు పద్ధతులను మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో భూకబ్జాలు, రౌడీయిజ దౌర్జన్యాలు, ఎక్కువై పోయాయని అంటూ .. మరొకసారి జగన్ ప్రభుత్వం వస్తే మన ఇంటి పత్రాలను కూడా జగన్ తాకట్టు పెట్టుకుంటాడన్నారు.. కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడాలని, జనసేన, టీడీపీ ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలని, పవన్ కళ్యాణ్ తీసుకున్న ఏ నిర్ణయానికి అయినా మనందరం కట్టుబడి ఉండాలని హితవు చెప్పారు.. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి అజయ్ కుమార్, ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ శశిధర్, జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, శ్రీకాళహస్తి ఇన్చార్జి వినీతకోట, రీజినల్ కో ఆర్డినేటర్ వనజ, కీర్తన, రాష్ట్ర, జిల్లా, పట్టణ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణపతి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించిన మదన్ లాల్

## - ముఖ్యమంత్రి కేసీఆర్ నిండునూరేళ్ళు ఆరోగ్యంగాఉండాలనిపూజలుచేసిన మదన్ లాల్



ఖమ్మం, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): వైరా మండలంలో శనివారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. విప్పల మడక గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద భానోత్ మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పూసలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుణ్యపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల్లో భాగంగా గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని మదన్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ...గణనాథులు చల్లని దీవెనలతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు నిండు నూరేళ్లు చక్కటి ఆరోగ్యం అందించాలని తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందించే శక్తిని ముఖ్యమంత్రి కేసీఆర్ కు అందిచాలి. ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి బాధ్యతలు చేపట్టాలని పూజించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి బాబు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్త వెంకటేశ్వరావు, మొరంపుడి ప్రసాద్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, మేదరమెట్ల రాము, వేడురి రామారావు, ఏదునూరు శ్రీనివాసరావు, సాధం రామారావు, గాలి శ్రీనివాసరావు, దేవరాజ్, మేద రాంబాబు, పారుపల్లి నాగ, ముత్తమాల విజయరాజు, అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, మేడ శ్రీను, దేవబత్తిని నవీన్, పోతినేని కొండయ్య, ఎడ్లపల్లి సురేష్, సింగరాపు నరేష్, అదురి ప్రేమ్ కుమార్, బత్తుల కోటేశ్వరరావు, ఏలురి నరసింహారావు, కామినేని శ్రీనివాస్ రావు, ముఖేష్, గద్దె శ్రీనివాస్ రావు, శెట్టిపల్లి శ్రీనివాస్ రావు, మేదరమెట్ల ప్రదీప్, జోనేబోయిన వెంకటేశ్వర్లు, వజినేపల్లి చక్రవర్తి, వేల్పుల నారాయణ, అయనల కనక రత్నం, వాగదని వెంకటేశ్వర్లు, అయోధ్య, శ్రీనివారావు, బట్టు రాఘవులు, సత్యనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, వెంగల వెంకటేశ్వర్లు, వాగదని నరసింహారావు, బత్తుల లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత అందరిది

## -మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

## -వేస్ట్ టూ వండర్ పోస్టర్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ సెషన్ 2 స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వేస్ట్ టు వండర్ కాంపిటీషన్ యొక్క పోస్టర్ ను కమిషనర్ అన్వేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వెస్ట్ టూ వండర్ లో పాల్గొనే వారు ఇంట్లో ఉన్నటు వంటి వేస్ట్ ప్లాస్టిక్, లేదా కార్డ్ బోర్డ్స్, టైర్ల నుండి డెకరేటివ్ ఐటమ్స్ లాంటి వస్తువులు తయారు చేసి మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. గెలుపొందిన వారికి అక్టోబర్ రెండో తేదీన ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. వేస్టేజ్ ను బయటపడి వేయకుండా రీసైకిల్, రీయూస్, అండ్ రెడ్యూస్ చేయవచ్చని అన్నారు. పట్టణాన్ని చెత్త రహితంగా మార్చే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిస్టమ్ మేనేజర్ వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈఓకి సమ్మె నోటీసు అందజేసిన మధ్యాహ్న భోజన కార్మికులు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): వేములవాడలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారికి ఈ నెల 28న చేపట్టే మధ్యాహ్న బోజన కార్మికుల సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు నాయకులు మాట్లాడుతూ వేములవాడ డివిజన్లో ఉన్న మండలాలు వారిగా మధ్యాహ్న భోజన కార్మికులు ఈనెల 28వ తారీకు నుంచి తమ మండలాలలో వంటలు చేయకుండా సమ్మెలోకి వెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని మాసాలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వక, వారికి ఇచ్చే మెనూ చార్జీలు కూడా అందజేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కాబట్టి అత్యవసర పరిస్థితులలో సమ్మెలోకి వెళ్లడానికి ప్రభుత్వమే పూర్తి కారణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో నెంబర్ 8 ప్రకారం ఏరియాస్ తో సహా చెల్లించాలని, కనీస వేతనం 18 వేల రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని అన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ చేయి కేటాయించాలని, అవసరమైన గ్యాస్ను కూడా సబ్సిడీకి ఇవ్వాలన్నారు.

వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియూ అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 7.5 లక్షల కోట్ల అక్రమాలు.. కాగ్ రిపోర్టుపై ప్రధాని మౌనం: సీఎం స్టాలిన్

చెన్నై, సెప్టెంబర్ 23: ప్రధాని మోదీతో పాటు ఆయన క్యాబినెట్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. కాగ్ రిపోర్టు ఇచ్చిన అక్రమాలపై ప్రధాని మోదీ స్పందించడంలేదని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కాషాయ పార్టీ ఆగడాలను ఆపేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. మత, విభజన, నిరంకుశ, కార్పోరేట్ రాజకీయాలను తరిమికొట్టాలన్నారు. స్పీకింగ్ ఫర్ ఇండియా పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన స్టాలిన్.. కాగ్ ఇచ్చిన రిపోర్టుపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

ఇండియా కూటమి అవినీతికి పాల్పడుతున్నట్లు మోదీ ఆరోపిసున్నారని, కానీ మోదీ పాలనలో దాగిన అవినీతిని కాగ్ ఎత్తిచూపిందని, ఆ రిపోర్టును మీరు చదివారా, ప్రత్యేక పార్లమెంట్ సెషన్‌లో దాని గురించి చర్చించారా అని స్టాలిన్ అడిగారు. మోదీ సర్కార్‌లో సుమారు 7.5 లక్షల అక్రమాలు జరిగినట్లు కాగ్ తన నివేదికలో పేర్కొన్నది. దీని పై మోదీ తన మౌనాన్ని వీడాలన్నారు. బీజేపీ ప్రభుత్వంలో అయిదు సీలు ఉన్నాయని, కమ్యూనలిజం(మతతత్వం), కరప్షన్(అవినీతి), కార్పొరేట్ పెట్టుబడిదారులు(కార్పొరేట్ క్యాపిటలిజం), చీటింగ్, క్యారెక్టర్ హత్యలకు పాల్పడుతోందని స్టాలిన్ ఆరోపించారు.

# ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): అక్టోబర్ 6,7,8 తేదీలలో నిర్వహించబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో ప్రచార వాల్ పోస్టర్లను వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ సిఐ కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించరు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాగుల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ల కోసం రాష్ట్ర అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఈ ఫోటో ట్రేడ్ ఎక్స్ పోలో మన ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్, వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులుపాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



ఖమ్మం, సెప్టెంబర్ 23: (నేటనిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమలలో పాల్గొని షేక్ గాలిబ్ పాషా దంపతుల వితరణతో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి తదుపరి వైరా 3,12,13వ డివిజన్లలో వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ



కార్యక్రమాలలో పాల్గొని పల్లిపాడు గ్రామంలో ఇటీవల చనిపోయిన తెలవైన పుల్లయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను, వైరా టౌన్ నాయకులు పంది సైదులు, ఎన్ ఎస్యుఐ వైరా నియోజకవర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, అమ్మపాలెం ఉపసర్పంచ్ కోసూరి భద్రమ్మ, షేక్ గాలిబ్ పాషా, గడల నరేంద్ర నాయుడు, కోసూరు నాగ సైదులు, కోసూరి చిన్న సైదులు, కోసూరి నాగేశ్వరావు, పెద్ద చలమ య్య, పొట్లపల్లి వెంకన్న, పొట్లపల్లి హుస్సేన్, కోనూరు నాగేశ్వరావు, చవగాని నాగేశ్వరావు, బొమ్మగాని వీరేందర్, కట్టుకూరి నరసింహారావు, ఊట్కూరి రంజిత్, పొట్లపల్లి అప్పారావు, ఎదునూరి శ్రీను, రేమల్లే రాము, సత్యం, శ్రీనాథ్, కిట్టు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న జరిగే ప్రజావాణి రద్దు

మెదక్,సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి):ఈనెల 25 న జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎఆూఅ లో జరుగనున్నందున సోమవారం జరిగే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దూరప్రాంతాలనుండి అవస్థలుపడి ప్రజావాణికి తరలి రావద్దని, జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఉన్నందున ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు .

# గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం నిజామాబాదు గ్రామం లో స్నేహ మిత్ర యూత్ మెగా యూత్ శ్రీకృష్ణ యాదవ సంగం బీరప్ప సంగం రెడ్డి సంగం లో నెలకొల్పి నటు వంటి గణనాధుని మంటప వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమం లో నిజామాబాదు సర్పంచ్ కేతిరెడ్డి అరుణ కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డ్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా డీసీసీ కార్యదర్శులు తాళ్ల పెల్లి ప్రభాకర్ కచ్చకాయల ఎల్లయ్య గ్రామశాఖ అధ్యక్షుడు లంబ రాజు వార్డ్ మెంబెర్స్ ముత్యాల శ్రీని వాస్ రెడ్డి తా ళ్లపె ఓల్లి మంగ ఎగ్గే లావణ్య వంగపెల్లి శోభన్ బాబు తాళ్లపెల్లి రాజయ్య యూత్ సభ్యులు తదితరులు పాలుగోన్నారు.

# లోక్ అదాలత్ లో 637 కేసుల పరిష్కారం



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో లోక్ అదాలత్ లో 637 కేసుల పరిష్కారం చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఎస్పీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు అవగాహన కల్పించి, కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి, ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ చంద్రయ్య, సీఎంఎస్ ఎస్ఐశ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. ఆందోళన చెందిన ప్రయాణికులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఆందోళన చెందారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుచ్చిరాపల్లి- శ్రీ గంగానగర్ హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు వల్సాద్ స్టేషన్ నుంచి బయలుదేరింది. ఇంతలో జనరేటర్ కోచ్‌లో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న బీ1 కోచ్‌కు ఆ మంటలు వ్యాపించాయి.

కాగా, హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు గమనించిన లోకో పైలట్లు అప్రమత్తమయ్యారు. ఆ రైలును వెంటనే నిలిపివేశారు. ఆందోళన చెందిన ప్రయాణికులు మంటలు వ్యాపించిన బీ1 కోచ్ నుంచి బయటపడ్డారు. అనంతరం మంటలను ఆర్పివేశారు. పవర్ కోచ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులంతా క్షేమమేనని, ఎవరూ గాయపడలేదని వెల్లడించారు.

# బిఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీ నుండి భారీ చేరికలు

## -గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



మహబూబాబాద్, సెప్టెంబర్ 23:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు దుంపల వేణు, షరీఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిలకర సైదులు, వెంకటరమణ, బ్రహ్మయ్య, దేవేందర్, అవుతాపురం గ్రామం నుండి పెద్దవంగర మండల వైస్ ఎంపీపీ కల్పన రాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కోట సురేష్, నానబాల సాంబరాజు, బొమ్మరబోయిన సాయిభాను, చాట్ల సతీష్ ముదిరాజ్, బీజేపీ యూత్ నేత అశోక్ కుమార్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారంతా బిఆర్ఎస్ లో చేరారు. ఈ సంధర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి ఇతర పార్టీల నుండి భారీగా బిఆర్ఎస్ లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము బిఆర్ఎస్ లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, ధర్మ పాల్, సోమయ్య, ఈశ్వర్, పాశం రమేష్, పరశురాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాంగ్ కోవిడ్‌తో అవయవాలకు తీవ్ర సమస్యలు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:సుదీర్ఘ కాలం కోవిడ్(ఒనీనిణ అనీలతిట) లక్షణాలతో బాధపడుతున్న వారిలో.. సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. లాంగ్ కోవిడ్‌తో ఉన్న వారిలో అవయవాలు ఎక్కువగా దెబ్బతింటున్నట్లు గుర్తించారు. కొత్త అధ్యయనానికి చెందిన రిపోర్టును రిలీజ్ చేశారు. ఎంఆర్ఐ స్కానింగ్‌ల ద్వారా ఈ విషయాలు బయటపడ్డాయి. సుదీర్ఘ కాలం కోవిడ్‌తో బాధపడుతున్న వారిలో.. ఊపిరితిత్తులు, మెదడు, కిడ్నీలు దెబ్బతింటున్నట్లు ఎంఆర్ఐ స్కానింగ్‌ల ద్వారా నిర్ధారణకు వచ్చారు. లాంగ్ కోవిడ్‌కు.. తీవ్ర ఆరోగ్య సమస్యలకు లింకు ఉన్నట్లు గుర్తించారు.

కొత్త స్టడీకి చెందిన నివేదికను లాన్సెట్ రెస్పిరేటరీ మెడిసిన్‌లో ప్రచురించారు. సుమారు 259 మంది రోగులపై ఆ స్టడీ చేశారు. కరోనా వైరస్ సోకి ఆస్పిటల్ చికిత్స పొందిన వారిలో అవయవాలు దెబ్బతింటున్న సమస్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. డిశార్చ్ అయి 5 నెలలు గడిచిన వారికి నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా చాలా తేడాను పసికట్టారు. కోవిడ్ రాని 52 మందితో ఆ తేడాలను పోల్చారు.

అత్యధికంగా ఊపిరితిత్తులపై ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. ఊపిరితిత్తుల్లో సుమారు 14 శాతం అధికంగా డ్యామేజ్ జరిగినట్లు తేల్చారు. బ్రెయిన్‌లోనూ సమస్యలు మూడింతలు అధికంగా ఉన్నట్లు ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా గుర్తించారు. ఇక కిడ్నీల్లో ఆ సమస్యలు రెండింతలు ఉన్నట్లు తేల్చారు. లాంగ్ కోవిడ్‌తో బాధిపడినవారి గుండెకు కానీ కాలేయానికి కానీ ఎటువంటి మార్పులు లేవని నిర్ధారణకు వచ్చారు.

సుదీర్ఘ కాలం కోవిడ్ లక్షణాలతో బాధపడుతన్న వారిలో కచ్చితంగా ఏదో ఒక అవయవం దెబ్బతింటోందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బెట్టి రామన్ తెలిపారు.

# సమావేశంలో మోటకొండూర్ తహసీల్దార్‌కు గుండెపోటు.. హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

ఆలేరు, సెప్టెంబర్ 23: ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం జరుగుతుండగా మోటకొండూర్ తహసీల్దార్ శాంతిలాల్ నాయక్ స్పృహతప్పి పడిపోయారు. ఇది గమనించిన అధికారులు ఆయనను హుటాహుటిన ఆలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయనకు గుండెపోటు వచ్చిందని తేల్చారు.

గుండెపోటు కారణంగా శాంతిలాల్ ఎడమ చేతి భాగం పనిచేయడం లేదని వైద్యులు వెల్లడించారు. కాగా, తహసీల్దార్ శాంతి లాల్ నాయక్ ఇప్పటికే బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నారు. ఇప్పుడు గుండెపోటు వచ్చి ఎడమ చేయి పనిచేయకుండా పోవడంతో ఆయన పరిస్థితి విషాదకరంగా మారింది.

# అరుణాచల్ అథ్లెట్లకు వీసా నిరాకరణ.. ఆసియా క్రీడలకు వెళ్లడంలేదన్న కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లకు వీసా ఇచ్చేందుకు చైనా నిరాకరించింది. ఇవాల్టి నుంచి హాంగ్జూలో ప్రారంభం అవుతున్న ఆసియా క్రీడల్లో(ఒబతిజీని ఉజీఎవబ) పాల్గొనేందుకు అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లు ఎంపిక అయ్యారు.

అయితే ఆ క్రీడాకారులకు చైనా వీసాలు జారీ చేయలేదు. ఆతిథ్య దేశం నుంచి క్లియరెన్స్ దక్కకపోవడం వల్ల ముగ్గురు వూషు అథ్లెట్లు ఆసియా క్రీడల్ని బహిష్కరించినట్లు తెలుస్తోంది. ఆ క్రీడాకారులు తమ అక్రెడిటేషన్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోలేదని, దాని వల్లే వాళ్లకు వీసా దక్కలేదని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి.

వూషు లేదా కింగ్ ఫూ క్రీడకు చెందిన ఇతర భారతీయ అథ్లెట్లు ఇప్పటికే హాంగ్జూ చేరుకున్నారు. జూలైలో చెంగ్డూలో వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్ జరిగాయి.

ఆ సమయంలోనూ ఈ ముగ్గురు అథ్లెట్లకు ఆ దేశం వీసాలు ఇవ్వలేదు. ఇటీవల రిలీజ్ చేసిన కొత్త మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్‌ను కూడా తమ భూభాగంగా చైనా చూపించుకున్నది.

ఈ వివాదం నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన అథ్లెట్లకు వీసా జారీ చేయలేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

అయితే అరుణాచల్ అథ్లెట్లకు వీసా ఇవ్వని కారణంగా ఆ దేశానికి వెళ్లడం లేదని క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగమని అన్నారు.

# కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రాలో ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ముందంజ- ఏటీఎంల్లో యూపీఐ ఉపయోగంతో విప్లవాత్మక మార్పులు

హైదరాబాద్, సెప్టెంబర్ 23:ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన ఏటీఎం నెట్వర్క్ ల్లో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ఉపయోగించి ఇంటర్‌ఆపరబుల్ కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రావల్ (ఐసీసీడబ్ల్యు) సేవను ప్రారంభించామని ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ గోవింద్ సింగ్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా అన్ని బ్యాంకులు తమ ఏటీఎంలలో ఇంటర్‌ఆపరబుల్ కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రావల్ ను అందించాలని కోరిందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ ఆదేశాన్ని నెరవేర్చడంలో ముందుందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏటీఎంల నుంచి సౌకర్యవంతంగా నగదు విత్‌డ్రా చేసుకునేందుకు యూపీఐలో యాక్టివ్‌గా ఉన్న బ్యాంక్ కస్టమర్లకు అధికారం ఇస్తుందన్నారు. ఫిజికల్ డెబిట్ కార్డ్ అవసరం లేకుండానే నగదు పొందవచ్చున్నారు. ఈ సంచలనాత్మక సేవ ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కస్టమర్లకు మాత్రమే కాకుండా బీమ్ ఉత్కర్ష్, బీమ్ యూపీఐ లేదా ఏదైనా ఇతర ఐసీసీడబ్ల్యు ప్రారంభించిన యూపీఐ అప్లికేషన్‌ను మొబైల్లో ఉపయోగించే ఇతర బ్యాంకుల కస్టమర్లకు కూడా దాని సౌలభ్యాన్ని విస్తరిస్తుందన్నారు. ఇది కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడంలో మా నిబద్ధతకు తార్కాణమని తెలిపారు. ఇది గణనీయమైన అభివృద్ధిని సూచిస్తుందన్నారు. మొబైల్ ఫోన్‌లో యూపీఐ యాప్‌ని ఉపయోగించడం నుంచి ఏ కార్డులు అవసరం లేకుండా ఏటీఎంని యాక్సెస్ చేయడానికి మారుతోందని పేర్కొన్నారు. ఇది తరువాతి తరానికి ప్రతిరూపం అన్నారు. ఈజీగా మనీ డ్రా చేయడానికి ఐసీసీడబ్ల్యు సౌలభ్యాన్ని పరిచయం చేశామన్నారు. దీనితో అనేక ప్రయోజనాలు కలవన్నారు. స్కిమ్మింగ్, క్లోనింగ్, ఇతర కార్డ్ సంబంధిత మోసాల ఉండవన్నారు. ప్రతి లావాదేవీకి ఒక సింగిల్ యూజ్ డైనమిక్ క్యూఆర్ కోడ్‌ను రూపొందించడం వల్ల భద్రతను మెరుగుపరుస్తుందన్నారు. యూపీఐకి లింక్ చేసిన అకౌంట్ల నుంచి ఉపసంహరణలను ఐసీసీడబ్ల్యు అనుమతి ఉన్నందున నగదు కోసం కార్డ్‌లను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కేవైసీ పూర్తి చేసినా కానీ కార్డ్‌ని అందుకోని కస్టమర్‌లకు యాక్సెసిబిలిటీ ఉంటుందన్నారు.

# రహేజా మైండ్‌స్పేస్‌లో రెండు భారీ భవనాలను కూల్చివేత

హైదరాబాద్ సెప్టెంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్ మదాపూర్‌లోని రహేజా మైండ్‌స్పేస్‌లో రెండు భారీ భవనాలను అధికారులు కూల్చివేశారు. అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ సహాయంతో రహేజా మైండ్‌స్పేస్‌లోని నెంబర్ 7, 8 భవనాలను క్షణాల్లోనే అధికారులు నేలమట్టం చేశారు. ఏడు అంతస్తుల్లో ఉన్న భవనాలు క్షణాల్లోనే కూల్చివేశారు. ఎడిఫిక్ ఇంజినీరింగ్ సంస్థ భవనాల కూల్చివేతను చేపట్టింది. అయితే, రెండు భవనాల స్థానంలో కొత్తగా భవనాలు నిర్మించనున్నారు. కొద్దికాలం కిందట భవనాలను నిర్మించారు. పలు సాంకేతిక కారణాలతో భవనాలకు సమస్యలు రావడంతో వాటిని కూల్చివేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ సహాయంతో భారీ ఎత్తున పేలుడు పదార్థాలను వినియోగించి.. పక్కనే ఉన్న భవనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ భవనాలను కూల్చివేశారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.